ప్రజాశక్తి

సోమవారం 11 డిసెంబర్ 2023 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



దెబ్బతిన్న గుండ్లకమ్మ ప్రాజెక్టు గేటును పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

గుండ్లకమ్మను ఎమర్జెన్సీ ప్రాజెక్టుగా ప్రకటించాలి

- ఏడాదికి ఒక గేటు కొట్టుకుపోవడం ఖాయం
- పంటలకు సాగు నీరు ఇవ్వాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్

ప్రజాశక్తి - మద్దిపాడు

గుండ్లకమ్మను ఎమర్జెన్సీ ప్రాజెక్టుగా ప్రకటించాలని, లేకపోతే ఏడాదికి ఒక గేటు చొప్పున అన్ని కొట్టకుపోతాయని సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్ అన్నారు. మద్దిపాడు మండలం మల్లవరం గ్రామమంలోని గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ కందుల ఓబుల్ రెడ్డి జలాశయాన్ని నాలుగు నియోజకవర్గాలకు తాగునీరు అందించేందుకు నిర్మించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట నిర్మాణంలోనే అనేక లోపాలు జరిగినట్లుగా తేటతెల్ల మవుతుందన్నారు. ఏడాదిన్నర కిందట మూడో నెంబర్ గేటు కొట్టకపోయినట్లు తెలిపారు.అది రిపేరు దశలో ఉండంగానే మరొక గేటు కొట్టకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనబడుతుంది అన్నారు. మిగతా గేట్లు కూడా తుప్పు పట్టి ఉన్నాయన్నారు. ప్రాజెక్టుకు వరద నీరు వస్తే అవి కూడా కొట్టకపోయే ప్రమాదం ఉందన్నారు. గేట్ల మరమ్మతుల కోసం ప్రభుత్వం తొమ్మిది కోట్లు కేటాయించినట్లు తెలిపారు. టెండర్లు వేసిన కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేన్నారు. ప్రభుత్వంపై నమ్మకం లేకనే కాంట్రాక్టర్లు ▸ 2లో

ఎన్యూమరేషన్ ఎప్పుడు..?

- పంట నష్టం అంచనాలకు ఆదేశాలు ఇవ్వని ప్రభుత్వం
- నీటమునిగిన పంటల గణాంకాలు తేల్చిన వ్యవసాయశాఖ
- సాయం కోసం ఎదురు చూస్తున్న బాధిత రైతులు



ఉరకెత్తిన మిర్చి తోట

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

తుపాను కోస్తా జిల్లాల్లో పంటలకు తీవ్ర నష్టం కలిగించింది. పంట చేతికందే దశలో కురిసిన భారీ వర్షాలకు పంటలు నీట మునిగాయి. వరి ఓదెలు నీళ్లలో తడిచి ముద్దయ్యాయి.పొగాకు పంట నేలవాలింది. జిల్లాలో 60వేల ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నాయి. ప్రతి రైతునూ ఆదుకుంటామని సిఎం జగన్ బాపట్ల జిల్లాలో పర్యటన సందర్భంగా హామీ ఇచ్చారు. పంట నష్టం ఎంత? ఎన్ని కోట్లు విలువైన ఉత్పత్తులు కోల్పోయాం? రైతులకు ఎంత పరిహారం ఇవ్వాలి? పంటల వారీగానూ, రైతుల వారీగానూ నష్టం అంచనాలు తయారు చేసే ఎన్యూమరేషన్ ప్రక్రియ ఇంత వరకూ మొదలు కాలేదు. కారణం రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖకు ఆదేశాలు ఇవ్వలేదు. వ్యవసాయశాఖ అధికారులు నీట మునిగిన పంటల వివరాలను మాత్రమే లెక్కలు వేశారు. వాటినే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించారు. రైతులను ఆదుకోవాలన్నా పరిహారం ఇవ్వాలన్నా తక్షణం ఎన్యూమరేషన్ చేయాలి. అందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు రావాలి. అపుడు వివిధ శాఖల అధికారులతో మండలాల్లో బృందాలు ఏర్పాటు చేస్తారు. రైతువారీగానూ, పంటలవారీగా జరిగిన నష్టాలను అంచనా వేసి ఎంత పరిహారం ఇవ్వాలో నివేదికలు తయారు చేయాల్సి ఉంది. దీనిపై వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించగా ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావాలని చెబుతున్నారు. ఎన్యూమరేషన్ చేయాలని ఆదేశాలు రాగానే ప్రక్రియను మొదలు పెడతామంటున్నారు. భారీ వర్షాలకు జిల్లాలో పొగాకు పంట 25వేల ఎకరాల్లో దెబ్బతిన్నది. ఎకరాకు కనీసం పాతికవేలకుపై గానే ఖర్చుపెట్టారు. మొత్తం 60 వేల ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నట్లు గుర్తించారు. ఇలా అన్ని జిల్లాల్లో పంట నష్టాలు జరిగాయి. నీటమునిగి దెబ్బతిన్న పంటలను మాత్రమే తేల్చారు. ఆర్థిక నష్టం ఎంతనేది తేల్చాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వలేదు. అయితే ఈ ప్రక్రియ పూర్తయితే రాష్ట్ర ప్రభుత్వం పరిహారం కోసం నిధులు కూడా విడుదల చేయాల్సి ఉంది. దీంతో ఎన్యూమరేషన్ ప్రక్రియను జాప్యం చేస్తుందనే చర్చ సాగుతోంది. కొంత కాలం ▸ 2లో

వారిద్దరికీ రాజకీయాల్లో నైతికత లేదు

- చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్‌పై విమర్శ
- తెలంగాణలో సెటిలర్లు కాంగ్రెస్‌కు ఓట్లు వేయలేదు
- అదే పరిస్థితి ఆంధ్రలోనూ టిడిపికి రిపిట్ అవుతుంది
- ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

రాజకీయాల్లో నైతికత లేకుండా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలినేని మాట్లాడారు. తెలంగాణా ఎన్నికలో టిడిపి కాంగ్రెస్‌కు సపోర్టు చేస్తే, జనసేన బిజెపికి సపోర్టు చేసిందన్నారు. ఆంధ్రలో ఇద్దరూ కలిసి పొత్తు పెట్టుకుంటున్నారని వివరించారు. అక్కడ వేరు వేరు పార్టీలకి మద్దతిచ్చి, ఇక్కడ పొత్తు పొట్టుకోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాజకీయల్లో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ చూడలేదన్నారు. వారిద్దరికి నైతికి విలువలు ఉన్నాయా..?అని ప్రశ్నించారు. తెలంగాణలో తమ వల్లే కాంగ్రెసు గెలిచిందని టిడిపి వాళ్ళు చెబుతున్నారని, వాస్తవానికి ఆంధ్రాకు చెందిన సెటిలర్లు హైదరాబాద్ సిటీలో ఉన్నారని తెలిపారు. అక్కడ కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలవలేదన్నారు. దీన్ని సెటిలర్లు టిడిపికి మద్దతు పలకలేదని స్పష్టమవుతోందన్నారు. రేపు ఆంధ్రలోనూ టిడిపి ఇదే గతి పడుతోందని వివరించారు.

తాను మంత్రిగా ఉన్నప్పుడు కొంతమంది వద్ద డబ్బులు తీసుకున్నానని చెప్పానని, అవి ఎన్నికలప్పుడు పార్టీ ఫండ్‌గా ఇస్తే తీసుకోవడం సహజమని వివరించారు. స్వతహాగా తాము ఆస్తులు పోగొట్టుకున్నట్లు చెప్పుకొచ్చారు. తమ తాతల ఆస్తిగా ఉన్న భూములు ఇందిరాగాంధీ ల్యాండ్ సీలింగ్ తెచ్చినప్పుడు చాలా పోయిందన్నారు. తరువాత ఎమ్మెల్యేగా గెలవడానికి తాను కూడా కొంత పోగొట్టానని చెప్పారు. ఈవిషయం తమ ఊరిలో విచారిస్తే తెలుస్తుందన్నారు. ఒంగోలు సిటిలోనే నేటికీ తనకు రూ.15కోట్లు అప్పు ఉందని చెప్పారు. ఆస్తులు అమ్మి అప్పులు తీరుస్తానని, ఎగొట్టే స్వభావం తనది కాదని వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో తన ఎన్నికల ఖర్చు అంతా తన వియ్యంకుడే చూశాడని పునరుద్ఘాటించారు. రాబోయే ఎన్నికల్లోనూ ఆయనే ఖర్చు పెడతారని వివరించారు. తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందని తాను బెట్టింగ్ కాశానని, తన కుమారుడు బిఆర్ఎస్ గెలుస్తుందని వాదించడంతో బెట్టింగ్ రద్దు చేసుకున్నానని పునరుద్ఘాటించారు.

రాబోయే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాలో కరెక్టు అభ్యర్థులకు సీట్లు ఇస్తే గతంకంటే జిల్లాలో ఒక సీటు అదనంగా గెలుస్తామని చెప్పారు. కార్యకర్తలంతా జిల్లాలో జగన్ మోహన్‌రెడ్డి సీట్లు ఇచ్చిన వారికే మద్దతుగా ఉండాలన్నారు. ఒంగోలులో తాను ▸ 2లో



గుండ్లకమ్మ ప్రాజెక్టు గేటు వద్ద ఏర్పాటు చేసిన ఎలిమెంట్లు

'గుండ్లకమ్మ' గేటుకు ఎలిమెంట్లు

- నీటి మట్టం తగ్గాక తాత్కాలిక మరమ్మతులు
- నీరంతా సముద్రం పాలవడంతో తగ్గిన నిల్వ

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

రెండు రోజుల తర్వాత కొట్టుకుపోయిన గుండ్లకమ్మ రెండో గేటుకు ఇరిగేషన్ అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. నీటిని ఆపే చర్యలు తీసుకున్నారు. శుక్రవారం రాత్రి తెగిపోగా ఆదివారం మధ్యాహ్నం వరకూ నీటిని బయటకు పంపుతూనే ఉన్నారు. నీటిమట్టం బాగా తగ్గాక గేటు నుంచి నీటి ప్రవాహ వేగం కూడా తగ్గింది. దీంతో గేటుకు ముందు బాగంలో అంటే రిజర్వాయర్‌లోపల వైపు ఉన్న గాడిలో మూడు ఎలిమెంట్లు పెట్టారు. దీంతో నీరు బయటకు పోకుండా ఆగింది. నీటి లీకులు కొనసాగాయి. వాటిని ఆపేందుకు ఇంజినీరింగ్ అధికారులు కుస్తీలు పడుతున్నారు. రిజర్వాయర్‌లో నీళ్లు ఉండటంతో పాటు ప్రవాహం తీవ్రంగా ఉన్నందున రెండు రోజులకుపైగా ఏమీ చేయలేక పోయారు. వేగానికి అక్కడ ఏమి పెట్టినా కొట్టుకుపోవడం ఖాయమని తేల్చారు. దీంతో నీటి మట్టం తగ్గితే గేటు నుంచి వెళ్ళే నీటి వేగం ▸ 2లో

ప్రజలకు చేరువగా పాలన : బూచేపల్లి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు సంక్షేమానికి కృషి చేస్తున్నారని, అలాగే గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకుని వచ్చి ప్రజలకు చేరువగా ప్రభుత్వ పాలన సాగిస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గజ్జలకొండ గ్రామ పంచాయతీ పరిధిలోని తూర్పుపల్లి, మాలపాటిపల్లి, పిచ్చి గుంటపల్లి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మార్కాపురం శాసనసభ్యులు కేపీ నాగార్జునరెడ్డి హాజరయ్యారు. ముందుగా జడ్పిటిసి సభ్యులు నారు బాపన్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులకు మేళ తాళాలతో బాణాసంచాను కాలుస్తూ ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లోని ప్రతి గడపకూ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించి ఆ కుటుంబం ఎంత మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు అందాయో వారికి తెలియజేశారు. స్థానికంగా ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే తప్పక వాటి పరిష్కార మార్గం చూపుతామని అన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం గజ్జలకొండ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయం ఆర్బికే కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, శాసనసభ్యులు కేపీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అవసరాలు తీర్చేందుకు ఆర్బీకే వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. రైతులకు అవసరమైన వ్యవసాయానికి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, అందించటంతోపాటు ఎప్పటికప్పుడు వ్యవసాయ సాంకేతికతను రైతులకు అందిస్తూ ఆధునిక వ్యవసాయాన్ని రైతులకు చేరువ చేస్తోందని అన్నారు. రైతు పండించే పంటను వారికి తగిన ధర వచ్చేవరకూ నిల్వ చేసుకునేందుకు వీలుగా గోడౌన్స్ నిర్మించి అందుబాటులోకి తెచ్చిందన్నారు. సేంద్రియ ఉత్పత్తులు పండించే రైతులకు ప్రభుత్వపరంగా కొంత అధిక ధర చెల్లించటం ద్వారా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. రోజుల తరబడి మండల కేంద్రాల్లోని ప్రభుత్వ కార్యాలయం చుట్టూ గ్రామస్తులు తిరగకూడదనే ఉద్దేశంతో ఆయా గ్రామాల్లోనే గ్రామ సచివాలయం ఏర్పాటు చేసి ప్రభుత్వ పాలనను రాష్ట్ర ప్రజలకు మరింత చేరువ చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తోట చందన, మండల విస్తరణ అధికారి రామ్మోహన్‌రెడ్డి, వ్యవసాయ అధికారి రామ్మోహన్ దేవిరెడ్డి శ్రీనివాసులు, పంచాయతీరాజ్ ఏఈ మోహన్ రాజా, ఎంపీటీసీలు సర్పంచులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆర్‌బికె భవనాన్ని ప్రారంభిస్తున్న జడ్‌పి చైర్మన్ బూచేపల్లి

గుండ్లకమ్మను ఎమర్జెన్సీ ప్రాజెక్టుగా ప్రకటించాలి

(మొదటిపేజీ తరువాయి)

ముందకు రావడం లేదన్నారు. ఏడాదికి ఓ గేటు కొట్టకపోతే జలాశయం మనుగడే ప్రశ్నార్థకమన్నారు. ఇప్పటికే ప్రాజెక్టు డెడ్ స్టోరీకి చేరిందన్నారు. సాగు తాగు నీరుకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ప్రాజెక్టులను కాపాడుకునే పరిస్థితి లేదని, కొత్తవి వచ్చే పరిస్థితి కూడా లేదని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు, పాలేటిపల్లి రిజర్వాయర్, రామతీర్థం ప్రాజెక్ట్ సమస్యలు కూడా పరిష్కారం కాలేదన్నారు. ప్రతి నీటి బొట్టు ను ఒడిసి పట్టుకోవాలని సిఎం చేస్తున్న ప్రకటనలు నీటి మూటలుగానే మిగిలా యన్నారు. సత్వరమే ప్రాజెక్టుకి నిధులు కేటాయించి గేట్లను మరమ్మతులు చేయించి నీరు వథా కాకుండా చూడాలన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జయంత్ బాబు మాట్లాడుతూ గుండ్లకమ్మ రెండో గేటు కొట్టుకుపోవడం దుర దృష్టకరమన్నారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. తుపాను వలన ప్రాజెక్టుకు నీరు వచ్చి చేరిందని రైతులు ఆనందించే లోపే గేటు కొట్టకపోవడం రైతుల ఆశలపై నీళ్లు చల్లినట్లు అయిందన్నారు. ప్రాజెక్టుకు సంబంధించి అధికారులకు అనేక సార్లు వినతి పత్రాలు అందజేసి, ధర్నాలు నిర్వహించినట్లు తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి.కొండారెడ్డి మాట్లాడుతూ నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు, రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు కొట్టుకు పోయిన ప్రాజెక్టు గేటుపై సమీక్షలు, ప్రకటనలు చేయలేదన్నారు. కొద్దిపాటి నీళ్లను కూడా నిలబెట్టలేని పరిస్థితులలో అధికారులు ప్రభుత్వ యంత్రాంగం ఉందన్నారు. డ్యామ్‌లోని నీరంతా పోయిన తర్వాత హడావిడి చేయడం పరిపాటిగా మారిందన్నారు. అనంతరం హనీఫ్ ఇంజినీరింగ్ అధికారులతో ఫోన్‌లో సంప్రదించగా తాత్కాలిక గేటు ఏర్పాటు చేసి నీరు బయటకు వెళ్లకుండా చూస్తామని చెప్పారు. ప్రాజెక్టును సందర్శించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్‌కె.మాబు, ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు జయంతి బాబు, కాలం సుబ్బారావు, మండల కార్యదర్శి ఆదిలక్ష్మి, సుబ్బారావు, వెంకటేశ్వర్లు,శ్రీను, కాశీం తదితరులు పాల్గొన్నారు.

గుండకమ్మ గేటుకు ఎలిమెంట్లు

(మొదటిపేజీ తరువాయి)

కూడా తగ్గుతుందని అంచనా వేశారు. ఆదివారం నాటికి నీరు చాలా వరకూ బయటకు పోయింది. సగానికిపైగా ఖాళీ అయింది. దీంతో ప్రవాహవేగం కూడా తగ్గడంతో గేటుకు తాత్కాలికంగా మూడు ఎలిమెంట్లను అడ్డంగా దించారు. నీటిని బయటకు పోకుండా నిలిపేశారు. ఎలిమెంట్ల మధ్య ఖాళీలు ఏర్పడంతో లీకుల వస్తున్నాయి. వాటిని కూడా అరికట్టే చర్యలు చేపట్టారు. రిజర్వాయర్ వర్షాలకు నిండింది. రిజర్వాయర్‌లో 2.5 టిఎంసీలకు వరకూ నీరు ఉంది. గేటు కొట్టుకుపోవడం వల్ల ఈ రెండు రోజుల నుంచి సుమారు టిఎంపి వరకూ బయటకు వెళ్లినట్లు సమాచారం. ఇరిగేషన్ అధికారులు మాత్రం 0.6 టిఎంసీ నీళ్లు పోయాయని, ఇంకా రిజర్వాయర్‌లో 1.4 టిఎంసి నీళ్లు ఉన్నాయని చెబుతున్నారు. వాటిని తాగునీటికి ఉపయోగిస్తామని చెబుతున్నారు. గేటు తెగకపోతే ఆరుతడి పంటలకు కూడా నీళ్లు వినియోగపడేవి. ఇపుడు నీళ్లన్నీ సముద్రం పాలయ్యాయి. గుండ్లకమ్మ గేట్ల నుంచి ఉధృతంగా నీళ్లు దిగువకు పరుగులు తీశాయి. ప్రాజెక్టు కట్టాక ఎన్నడూలేని విధంగా గుండ్లకమ్మ దిగువ భాగాన సముద్రం మాదిరిగా నీటి ప్రవాహం కనిపించింది. రెండు ఒడ్డులకు తన్నుకుని నీరు ప్రవహించింది. ఈ నీరంతా సముద్రంలోకి చేరింది. నీరు బయటకు పోవడంతో ఎగువభాగాన నిన్నటి వరకూ నిండుగా నీరుంది. ఇపుడు ఖాళీగా కనిపిస్తోంది. ఎగువభాగాన ఒట్టిపోయినట్లు కనిపిస్తోంది. రైతులు గుండ్లకమ్మను చూసి గుండెలు బాదుకుంటున్నారు. మత్స్యకారులు కూడా చేపలు పోయాయని ఆందోళన చెందుతున్నారు. ఏదేమైనా ప్రభుత్వ నిర్లక్ష్యానికి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి ఇప్పటికైనా గేట్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఉంది.

కార్తీక వనభోజనాలు

ప్రజాశక్తి-కంభం రూరల్

కంభం చెరువు కట్టపైశ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వనభోజనాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆమంచి స్వాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు కాపులకు అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గిద్దలూరు అసెంబ్లీ టికెట్ తనకే తనకే కేటాయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. .గిద్దలూరులో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం అధ్యక్షుడు కాసుల పాండు, పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ కుప్పా రంగనాయకులు, తురిమెళ్ల మాజీ సర్పంచి ఎన్. వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్యూమరేషన్ ఎప్పుడు..?

(మొదటిపేజీ తరువాయి)

ఆపితే నష్టం అంచనాలను తగ్గించడానికి వీలుంది. పొగాకు లాంటి పంటలను పీకేసి మళ్లీ నాట్లు వేస్తారు. అపుడు రైతులు పరిహారం విషయం మరిచిపోతారు. తడిన వరిని కూడా ఎండలు కాశాక నూర్పిడి చేస్తారు. రంగు మారతాయి.వాటిని కొనాలనే డిమాండ్ ముందుకొస్తుంది. అపుడు పరిహారం వ్యవహారం మరుగున పడుతుంది. ఇలాంటి మెలికలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భారాలను తప్పించుకునేందుకు ఈ తరహా జాప్యాలు చేస్తుంది. సిఎం జగన్ బాపట్ల జిల్లాలో పర్యటించి నష్టపోయిన ప్రతిరైతునూ ఆదుకుంటామని ప్రకటించారు. అందుకు తగిన చర్యలు మాత్రం ఇంకా మొదలు కాలేదు .ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు కూడా ఉమ్మడి ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో పర్యటించారు.రైతులను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తుపానుకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. రైతులను ఆదుకోవాలని కోరారు. పార్టీల నుంచి ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇంత వరకూ నష్టం అంచనాలు వేసేందుకు అవసరమైన ఆదేశాలు ఇవ్వలేదు.

వారిద్దరికీ రాజకీయాల్లో నైతికత లేదు

(మొదటిపేజీ తరువాయి)

కూడా గతం కంటే ఎక్కువ మెజారిటీతో గెలుస్తానని దీమా వ్యక్తం చేశారు. ఒంగోలులో పార్టీ కార్యకర్తలు తాము అధికారంలో ఉన్నామని నిర్లక్ష్యంగా ఉన్నారని, వారిని అప్రమత్తం చేసేందుకే అందరూ కలిసి కట్టుగా సపోర్టు చేస్తే పోటీచేస్తానని తాను చెప్పినట్లు తెలిపారు. తన కోసం ఏమైనా చేసే కార్యకర్తలు తనకు ఉన్నారన్నారు. 2024 ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సిఎం అవుతాడని, వైసిపి జెండా రెపరెపలాడుతోందని బాలినేని పేర్కొన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి హెలికాప్టర్‌లో తిరిగాడని చంద్రబాబు చెబుతున్నాడని, చంద్రబాబు సిఎంగా ఉన్నప్పుడు తుపాన్ బాధితులను హెలికాప్టర్‌లో వచ్చి పలుకరించకుండా సైకిల్‌పై వచ్చి పలుకరించారా..? అని ప్రశ్నించారు. గుండ్లకమ్మ గేట్లు కొట్టుకు పోవడం వెనుక గతంలో తెలుగుదేశం పార్టీ ఐదేళ్ల పాలనలో మెయింటినెన్స్ సక్రమంగా లేకపోవడమే కారణమన్నారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం గుండ్లకమ్మ గేట్లు మరమ్మతులకు సంబంధించి రూ.9కోట్లతో టెండర్లు పిలిచిందని, త్వరలోనే పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ప్రాజెక్టులో ఉన్న 1.4 టిఎంసిల నీటిని ప్రజల అవసరాలమేకు వినియోగిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, సిటీ కన్వీనర్ కటారి శంకర్, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, గంటా రాము పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యను పరిష్కరించిన సర్పంచి

ప్రజాశక్తి–కనిగిరి

కనిగిరి మండలం పాత యేరువారిపల్లి లోకి వచ్చే వాగు మోటార్ సర్వీస్ వైర్ తెగిపోయింది. ఈ విషయం గురించి తెలుసుకున్న సర్పంచి దమ్ము వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎం రమణారెడ్డి తక్షణమే స్పందించారు. కొత్త విద్యుత్ వైర్ తీసుకొని వచ్చి రిపేర్ చేయించారు. వారికి గ్రామానికి చెందిన రొండా ఆదినారాయణ, మారం జగన్‌రెడ్డిలు సహకారం అందించారు. నీళ్లలో గుండా వాగు ప్రాంతానికి చేరుకొని విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టడంతో గ్రామప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

పొదిలి అభివృద్ధికి కృషి: కందుల

ప్రజాశక్తి-పొదిలి

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరగలేదు. ఎవరి ఆస్తులు ఆక్రమణ జరగలేదు. ఆరోజు పొదిలి పట్టణంలో నీటి సమస్యను తీర్చేందుకు ప్రతిరోజూ 240 ట్రిప్పులు తోలి ప్రజలకు ఏ సమస్య లేకుం డా చేశాం. ఈరోజు ప్రభుత్వం 250 ట్రిప్పులు తోలుతు న్నామని చెబుతూ రికార్డులో బిల్లులు చేసుకుంటున్నారని, ఎక్కడా నీరు రావడం లేదని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పొదిలి పట్టణంలో వరుసగా మూడో రోజు ఆదివారం విశ్వనాథపురంలో "బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల ఇంటింటికీ తిరుగుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో వైసిపి ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతూ ప్రజా సంపద దోపిడీ చేస్తోందని విమర్శించారు. మీకే సమస్య వచ్చినా ఈ నారాయణరెడ్డి మీకు అందుబాటులో ఉంటాడని అన్నారు. తాను చేసిన పనులు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందుల

ఒకసారి గుర్తు చేసుకుని ఆలోచించి ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కాటూరి వెంకటనారాయణ రావు(పెద్దబాబు), పొదిలి పట్టణ తెలుగుదేశం నాయకులు మిగడ ఓబుల్ రెడ్డి, ముల్లా ఖుర్దూస్, యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ స్వర్ణ గీత, నాయకులు ఎస్కె రసూల్, శామంతపూడి నాగేశ్వరరావు, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, జ్యోతి మల్లికార్జున, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడుగడుగునా కందులకు పట్టణ ప్రజలు ఘనస్వాగతం పలికారు.

పడిభజనలో 'శిద్దా' దంపతులు

ప్రజాశక్తి-చీమకుర్తి



స్థానిక హరిహరక్షేత్రంలో అయ్యప్ప పడిభజన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మిపద్మావతి దంపతులు, టిటిడి బోర్డు సభ్యులు శిద్దా సుధీర్‌కుమార్, శృతి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది హరిహరక్షేత్రంలో అయ్యప్పస్వామి పడిభజన, నగరోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా ఆంజనేయప్రసాద్ ,శిద్దా పెదబాబు పాల్గొన్నారు.

ఆర్ఎంపిలకు సీజనల్ వ్యాధులపై శిక్షణ

ప్రజాశక్తి-కంభం రూరల్

డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆర్ఎంపి, పిఎంపి వైద్యులకు ఆదివారం స్థానిక గౌతమి హైస్కూల్లో గుండె జబ్బులు, సీజనల్ వ్యాధులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్స్ ఎండి, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, లాపరో స్కోపిక్ సర్జన్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ అనిల్ కుమార్, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ కోట శబరి గిరీష్ తదితరులు గుండె జబ్బులు, సీజనల్ వ్యాధులపై ఆర్ఎంపి వైద్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ శివ నాయక్‌తో పాటు కంభం పరిసర మండలాల ఆర్ఎంపీలు, పిఎంపీలు పాల్గొన్నారు.

టిడిపి అధికారంలోకి రావాలి: డాక్టర్ ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డు బోయపాలెంలో మన ఊరు -మన ఉగ్ర, బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కనిగిరి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో లోని అంశాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు తీరాలన్న వెనుకబడిన కనిగిరి ప్రాంతంతో పాటు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధించాలన్నా టిడిపి అధికారంలోకి రావాలని అందుకు మీరందరూ




ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న డాక్టర్ ఉగ్ర

సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వివిఆర్ మనోహర్‌రావు, తమినేని శ్రీనివాసరెడ్డి, షేక్ అహ్మద్, చిలకపాటి లక్ష్మయ్య, షేక్ నజీముద్దీన్, బుల్ల బాలబాబు, జంషీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

అప్పుల బాధతో అర్ధాంతరంగా తనువు చాలిస్తున్న రైతన్న కుటుంబాలను ఆదుకునేందుకు వైసిపి ప్రభుత్వం ముందుంటుందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తూర్పుపల్లి, కొండేపల్లి గ్రామాలకు చెందిన గోలమారి కోటిరెడ్డి, మూల ఆదినారాయణమ్మ కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన ఏడు లక్షల రూపాయలు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం చేసి నష్టాలు రావడంతో అప్పులు ఇచ్చిన వారి వద్ద నుంచి ఒత్తిడి పెరగడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన గొలమారి కోటిరెడ్డి, మూల ఆదినారాయణమ్మ కుటుంబాలకు వైసిపి ప్రభుత్వం అండగా నిలబడిందని అన్నారు. రైతన్నలు ఆత్మహత్యలు చేసుకోవడం సమస్యకు శాశ్వత పరిష్కారం కాదని అన్నారు. రైతు సోదరులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఏట దేవిరెడ్డి శ్రీనివాసులు, జెడ్పీటీసి నారు బాపనరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, తూర్పుపల్లి ఎంపిటిసి మాలపాటి శ్రీనివాసరెడ్డి, గజ్జలకొండ ఆర్‌బీకె సిబ్బంది వెంకటేష్, నవీన్ కుమార్, రైతులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

కార్తీక మాస వన భోజనాలు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

సగర ఉప్పర వంశస్థుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక మాస వన భోజనాలను ఆదివారం ఘనంగా నిర్వహించి నట్లు సంఘం అధ్యక్షులు కొప్పుల వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు సతికెల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి మేడిగ వీరాంజనేయులు, కోశాధికారి మట్టం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమా నికి వైసిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, రాష్ట్ర సగర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బంగా రు రమణమ్మ, శీనయ్య, సగర సంఘం నాయ కులు జంపన వీర శ్రీనివాసులు, భయన్న, సంఘం కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. కార్యవర్గ సభ్యుల చేత సంఘం పెద్దలను,



సగర సంగం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

అతిథులను ఘనంగా సన్మానించారు. కార్తీక మాస వన భోజనాల కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొప్పుల శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ మట్టం రమాదేవి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చంపాలన్న ఉద్దేశంతోనే దాడి: డిఎస్‌పి

ప్రజాశక్తి-శింగరాయకొండ: శింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం లో శనివారం మధ్యాహ్నం మిరియం శ్రీకాంత్ అనే వ్యక్తిపై కొల్లా సాయి చరణ్, షేక్ షరీఫ్, ఏ రహీం అనే ఇద్దరు కత్తితో దాడి చేసి చంపబోగా అతని మెడపై తీవ్ర రక్త గాయం అయ్యింది. మిరియం శ్రీకాంత్ అను అతను ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం ఇద్దరు నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. శింగరాయకొండ ఇన్‌ఛార్జి ఎస్ఐ వి వెంకటేశ్వరరావు నిందితులు ఇద్దరినీ శనివారం రాత్రి అరెస్టు చేశారు. ఒంగోలు డిఎస్‌పి వి నారాయణస్వామి రెడ్డి రిమ్స్‌లో చికిత్స పొందుతున్న శ్రీకాంత్‌ను పరామర్శించి అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు సేకరించారు. చంపాలన్న ఉద్దేశంతోనే దాడి చేశారని వివరించారు. జరిగిన వెంటనే పోలీసులు అప్రమత్తమయి అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో కొల్లా సాయి చరణ్‌పై రెండు కేసులు, షేక్ షరీఫ్‌పై నాలుగు కేసులతో పాటుగా రౌడీ షీట్ కలిగి ఉన్నారని ఆయన తెలిపారు. రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మిరియం శ్రీకాంత్‌ను మెరుగైన వైద్యం కోసం ఆదివారం నాడు ఓ ప్రైవేటు వైద్యశాలకు పంపించినట్టు తెలుస్తోంది. ఒంగోలు డిఎస్పి వి నారాయణస్వామిరెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ముద్దాయిలు ఇద్దరినీ అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచామని తెలిపారు. గాయపడిన శ్రీకాంత్‌కు ప్రాణాపాయం లేదని వివరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సీఐ వి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కారు ఢీకొని 40 గొర్రెలు మృతి

ప్రజాశక్తి-కొత్తపట్నం: మండలంలోని అల్లూరు గ్రామంలో ఇన్నోవా సిల్వర్ కారు ఢీకొన్న సంఘటనలో 40 గొర్రెలు మరణించాయి. బాధిత అల్లూరు గ్రామానికి చెందిన బాధిత గొర్రెల కాపరి పల్లబోయిన సోమయ్య చెందిన గొర్రెల కాపరి లబోదిబోమంటున్నాడు. తనతో పాటు మరికొంత మంది కలిసి అల్లూరు రోడ్‌లో వాహనాల రాకపోకలను నిలిపివేశారు. గొర్రెల కాపరులకు నష్టపరిహారం కల్పించే అంతవరకు ఇకనుంచి వెళ్లేది లేదని తెలియజేశారు. నిర్లక్ష్యంగా నడిపిన కారు డ్రైవర్ను తక్షణమే పట్టుకోవాలని, న్యాయం చేయాలని కోరారు. గొర్రెల మృతిపట్ల సిపిఎం జిల్లా, మండల కమిటీలు ఖండించాయి. గొర్రెల యజమాని సోమయ్యకు న్యాయం చేయాలని వారు కోరారు.

భార్యపై భర్త హత్యాయత్నం

ప్రజాశక్తి-చీరాల: వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళను వివాహం చేసుకోవాలని కట్టుకున్న భార్యపై భర్త హత్యయత్నానికి పాల్పడిన సంఘటన ఆదివారం పట్టణంలోని వైకుంఠపురం శ్రీరాంనగర్‌లో జరిగింది. బాధితురాలైన భార్య అవుట్ పోస్ట్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులోని వివరాలు మేరకు.. గద్దె వెంకట నాగలక్ష్మికి రమేష్‌తో గత 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. తొలి కాన్పు సమయంలో ఆమె కొంత అనారోగ్యం పాలై తల్లిదండ్రుల సహకారంతోనే వైద్యుల సలహా మేరకు మందులను కొనసాగిస్తోంది. ఈ తరుణంలో గతంలో నాగలక్ష్మి ఇంటిలో పనిచేసేందుకు అదే ప్రాంతానికి చెందిన ఓ మహిళ, ఆమె కుమార్తె వస్తూ ఉండేవారు. ఈ క్రమంలో పనిచేసే మహిళ కుమార్తెతో వెంకట నాగలక్ష్మి భర్త రమేష్ పరిచయం పెంచుకొని ప్రేమాయణం కొనసాగి స్తూ భార్యతో తరచూ గొడవ పెట్టుకొని పుట్టింటికి పంపిస్తూ ఉండేవాడు. అయితే పథకం ప్రకా రం వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళ ను వివాహం చేసుకోవాలనే ఉద్దేశంతో తన భర్త రమేష్ కొంతకాలం కిందట ఎల్ఐసి బాండ్లు పేరుతో తనతో పలు సంతకాలు చేయించుకు న్నాడని, తీరా చూస్తే అవి విడాకుల కాగితాలని తెలిసిందని అన్నారు. తనపై ఆదివారం దాడి చేసి చెప్పుకోలేని చోట్ల కొట్టి హత్యాయత్నానికి పాల్పడ్డాడని, అవుట్ పోస్ట్ పోలీసులకు నాగలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. జరిగిన విషయం తల్లిదండ్రులకు తెలియజేయడంతో వారి సాయంతో 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఏరియా వైద్యశాలకు చేరుకున్నట్లు బాధితురాలు తెలిపింది.



సీజ్ చేసిన ద్విచక్ర వాహనాలతో పోలీసులు

గిద్దలూరులో కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి-గిద్దలూరు

అసాంఘిక కార్యకలాపాలు నివారించడానికి కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహిస్తున్నామని సీఐ దేవప్రభాకర్ తెలిపారు. పట్టణంలోని అర్బన్ కాలనీలో ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ దేవ ప్రభాకర్ మాట్లాడుతూ కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం వలన ప్రజల రక్షణ తదితర విషయాలు తెలుసు కోవచ్చని అన్నారు. అలాగే అనుమానా స్పదంగా ఎవరైనా కొత్త వ్యక్తులు గానీ, నేరస్తులు గానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని తెలిపారు. నేరరహిత పట్టణాలు, గ్రామాలుగా చేయాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ మలికగర్గ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సెర్చ్‌లో సరైన పత్రాలు లేని దాదాపు 16 ద్విచక్ర వాహనాలను, 2 ఆటోలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ దేవ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్‌సీ, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో కంభం సీఐ రాజేష్, గిద్దలూరు ఎస్ఐ వెలగ మహేష్, గిద్దలూరు, కంభం సర్కిళ్ల ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





గాయపడిన యువకుడు

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఎదురెదురుగా వస్తున్న రెండు మోటారు సైకిళ్లు ఢీకొని ఒక యువకునికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం యర్రగొండపాలెంలోని పుల్లలచెరువు రోడ్డులో చోటు చేసుకుంది. యర్రగొండపాలెం నుంచి పుల్లలచెరువు మోటారు సైకిల్‌పై ఒకరు వెళుతుండగా, పుల్లలచెరువు నుంచి యర్రగొండపాలేనికి ఒకరు మోటారు సైకిల్‌పై వస్తున్నారు. ఈ రెండు మోటారు సైకిళ్లు ఢీ కొన్నాయి. కాగా అక్కడే రోడ్డుపై ఆగి ఉన్న రోలర్ కింద తిరుమలగిరి కాలనీకి చెందిన చేవూరి బద్రి అనే యువకుడు పడిపోయాడు. అతడికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదవశాత్తు రోలర్ ఆగి ఉండడంతో ప్రాణ నష్టం జరగలేదు. అదే రోలర్ వెళ్తుంటే బద్రి నుజునుజ్జు అయ్యేవాడు. తీవ్ర గాయాలపాలైన క్షతగాత్రుడిని యర్రగొండపాలెంలోని ఏరియా వైద్యశాలలో చేర్పించి చికిత్సలు అందిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయుడికి రిమాండ్

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న శ్రీనివాస ప్రసాద్ అనే ఉపాధ్యాయుడికి కోర్టు రిమాండ్ విధించింది. మాయమాటలు చెప్పి విద్యార్థినిని ఇంటికి పిలిపించుకోవడమే కాకుండా ప్రశ్నించిన విద్యార్థిని సోదరుడిపై కత్తితో దాడి చేయడంతో అతనిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నిందితుడిని దర్శి డిఎస్పీ అశోక్ వర్ధన్ ఆధ్వర్యంలో గిద్దలూరు కోర్టులో హాజరు పరచగా కోర్టు అతడికి రిమాండ్ విధించిందని పెద్దదోర్నాల ఎస్ఐ అంకమరావు తెలిపారు.


అరటి తోటలు పరిశీలిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

రైతులకు న్యాయం చేస్తాం : మంత్రి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటను నమోదు చేసి రైతులకు నష్టపరిహారం అందజేస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున భరోసా ఇచ్చారు. భట్టిప్రోలు, కొల్లూరు మండలాల్లోని లంక గ్రామాల్లో దెబ్బతిన్న వాణిజ్య పంటలను ఆదివారం పరిశీలించారు. తుఫాను ఎవరికి చెప్పి రాదని అన్నారు. దానిని ఏ ఒక్కరూ ఆపలేరని అన్నారు. ఆపుతానని చెప్పిన ప్రతిపక్ష నేత ఎక్కడున్నాడో తెలియదని పేర్కొన్నారు. వాతావరణ శాఖ తుఫాన్ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో సిఎం జగన్మోహన్‌రెడ్డి ముందుగానే అధికారులకు ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తానికి వస్తానని, ఆ సమయంలో ఏ ఒక్క రైతు తనకు న్యాయం జరగలేదని, నష్టపరిహారం అందలేదని చెప్పడానికి వీలు లేదని అధికారులను హెచ్చరించారు. రైతులను అన్ని విధాలా వైసిపి ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. వ్యవసాయమే దండగ అన్న ప్రతిపక్ష నేత చంద్రబాబు నేడు రైతులపై కపట ప్రేమ ఒలకపోస్తున్నారని ఆరోపించారు. తుఫాను కారణంగా జరిగిన నష్టం తీవ్రమైనదని అన్నారు. అందుకు తీవ్రంగా చింతిస్తున్నట్లు పేర్కొన్నారు. వరి సాగుచేసిన రైతులకు కోలుకోవాలని దెబ్బ తీసిందని, ప్రభుత్వం అండగా ఉండి రైతును ఆదుకుంటుందని చెప్పారు. ఆయన వెంట బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.


బైకు ర్యాలీలో టిడిపి నేత సజ్జా వెంకటేశ్వరరావు

ఐక్యతతోనే సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి - చీరాల

దేవాంగులంతా ఐక్యంగా ఉంటేనే ఎలాంటి సమస్యలు ఎదురైన సులువుగా పరిష్కరించుకోవచ్చని టిడిపి నాయకులు సజ్జా వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని జాండ్రపేట హై స్కూల్ గ్రౌండ్‌లో బాపట్ల జిల్లా దేవాంగ వనభోజన మహోత్సవం వైభవంగా ఆదివారం నిర్వహించారు. శ్రీ హంపి హేమ కోట శ్రీ గాయత్రి మహా సంస్థాన పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ దయానందపురి మహా స్వామిజి హాజరయ్యారు. స్వామికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సజ్జా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పందిళ్ళపల్లి నుండి జాండ్రపేట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్తిక పురాణ ప్రవచనం, సత్కార మహోత్సవాలు, చిన్నారులకు ఆటలు, పాటలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.


ఛలో విజయవాడ తరలి వెళుతున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది

ఉద్యోగులు చలో విజయవాడ

ప్రజాశక్తి - చీరాల

విజయవాడలో చేపట్టిన మునిసిపల్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల మహాసభను జయప్రదం చేసేందుకు చీరాల జెవిసి నాయకులు ఆధ్వర్యంలో బస్సులో చలో విజయవాడకు ఆదివారం తరలి వెళ్లారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి ఉద్యోగులందరూ తమ సమస్యల పరిష్కారం కోసం జేవిసి పిలుపు మేరకు తరలి వెళ్లారు. రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మొదటి సభ కావడంతో ఉద్యోగులు పూర్తిస్థాయిలో తరలి వెళ్లారు. స్థానిక జేవిసి అధ్యక్షులు, నాన్ గజిటెడ్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల

కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం విధానాలపై కార్మికులు ఆందోళనకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందర్ కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. వచ్చే జనవరి 8న కలెక్టరేట్ల వద్ద జరిగే ధర్నాకు సిద్ధం కావాలని కోరారు. ఈ ధర్నాకు పెద్ద సంఖ్యలో కార్మికులు తరలిరావాలని మజుందార్ కోరారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తోందని అన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రజల సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే విధానాలను వేగవంతం చేస్తోందని అన్నారు. ఈ విధానాలతో అనేక మంది ఉపాధి కోల్పోతున్నారని అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, భద్రతా చట్టాలు అమలు కావటం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక మతోన్మాద విధానాలను సమర్ధిస్తోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై దిగువ స్థాయి వరకు ప్రచారం నిర్వహించాలని కోరారు. జనవరి 8న వేల సంఖ్యలో కార్మికవర్గాన్ని సమీకరించి కలెక్టరేట్ల వద్ద ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో గత ఎన్నికలకు ముందు కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి ఎన్నికల కువెళ్లాలని అన్నారు. లేని పక్షంలో కార్మికవర్గ అసంతృప్తిని చూడాల్సి వస్తోందని అన్నారు. సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు హనుమంతరావు, ప్రతాప్, సామ్యూల్, కె శ్రీనివాస్, జె ధర్మరాజు, డి ధనలక్ష్మి, కె శరత్ బాబు, దాసు, జిల్లాలో వివిధ రంగాల నాయకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సిహెచ్ మజుందర్

సూపర్‌డ్రైవ్ లాండ్రి షాపు ప్రారంభం

ప్రజాశక్తి - దర్శి

తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అత్యాధునిక పరికరాలతో ప్రకాశం జిల్లాలో ఎక్కడా లేని విధంగా ఒంగోలులో సూపర్‌డ్రైవ్ లాండ్రి షాపును ఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాగుంట మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో జిల్లాలో ఎక్కడా లేని విధంగా ఈ షాపు ఉండటం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో తాళ్లూరు జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, సరస్వతి విద్యాసంస్థల అధినేత ఏవీ రమణారెడ్డి, దర్శి కౌన్సిలర్ వీసీ రెడ్డి పాల్గొన్నారు.


లాండ్రి షాపులో దుస్తులు పరిశీలిస్తున్న ఎంపి మాగుంట

11నుంచి గ్రానైట్ గనుల్లో తనిఖీ

ప్రజాశక్తి - చీమకుర్తి

గనుల భద్రతా వారోత్సవాలలో భాగంగా ఈనెల 11నుంచి రీజియన్-3 ప్రాంతాలలోని గ్రానైట్ గనులలో తనిఖీలు చేపడుతున్నట్లు భద్రతా వారోత్సవాల కమిటీ ఉపాధ్యక్షుడు చలువాది బదరీ నారాయణ, ఆర్‌పి రవి, ప్రధాన కార్యదర్శి పి వెంకటలోకేష్, కోశాధికారి, ఆపిల్ గ్రానైట్ ఏజెంట్ శిద్దా పవన్‌కుమార్ పేర్కొన్నారు. రామతీర్ధంలోని విటిసిలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. 21వ గనుల భద్రతా వారోత్సవాలను ప్రకాశం, బాపట్ల, పల్నాడు ప్రాంతాలకు చెందిన రీజియన్-3 గనుల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆపిల్ గ్రానైట్స్ హోస్టింగ్‌గా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. మైన్స్ డిపార్ట్‌మెంట్ మార్గదర్శకంలో సేఫ్టీ అధికారుల పర్యవేక్షణలో ఈనెల 4నుంచి 9వరకు ట్రేడ్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్మికులు, సిబ్బంది, ప్రతి ఒక్కరూ భద్రతపై అవగాహన కలిగి ఉండాలనే లక్ష్యం, భద్రత దినచర్యగా మారాలన్నదే సేఫ్టీవీక్ లక్ష్యమన్నారు. ఈనెల 24న ఒంగోలులో సేఫ్టీవీక్ ఫైనల్‌డే నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హంసా గ్రానైట్ ఏజెంట్ ఎన్ చంద్రారెడ్డి, జివిటిసి ప్రధాన కార్యదర్శి ఎ భాస్కరరెడ్డి, వివిధ గ్రానైట్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.


విలేకర్ల సమావేశంలో గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులు

పేదలకు అండగా టిడిపి : స్వామి

ప్రజాశక్తి - శింగరాయకొండ

టిడిపి పేదలకు అండగా ఉంటుందని కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. మూల గుంటపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని అమరావతిరోడ్‌లో బాబుష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి కష్ణ, సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు, నరాల సుధాకర్, షేక్ యస్థాని, శీలం చంటి, సుదర్శి ప్రసాద్ రావు, పసుపులేటి వెంకట శేషు పాల్గొన్నారు.

ధర్మ చక్ర బుద్ధ విహారం ప్రారంభం

ప్రజాశక్తి - శింగరాయకొండ

శింగరాయకొండలో ధర్మ చక్ర బుద్ధ విహారం ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అశోక్ కుమార్‌రెడ్డి, డాక్టర్ ధనుంజయుడు, డాక్టర్ వెంకట్రావు, బియరకత్ బోధి అల్లు వెంకటేశ్వర్లు, ప్రసాద్ బోధి, అల్లు రామ నరసయ్య, అంబేద్కర్ అభిమానులు, బుద్ధ ధర్మ అభిమానులు పాల్గొన్నారు.

అడ్మినిస్ట్రేటివ్ ఉపాధ్యక్షుడిగా కొంజేటి

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు

వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ ఉపాధ్యక్షుడిగా నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన కొంజేటి వెంకటసురేష్ బాబు ఎన్నికయ్యారు. విజయవాడలోని అయాన్ కన్వెన్షన్ హాల్‌లో గాయత్రి ప్రకాశం ఐకాన్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ 2024 ప్రెసిడెంట్ రవిచంద్రన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సురేష్‌బాబు చే ప్రమాణ స్వీకారం చేయించారు. వాసవీ క్లబ్ ప్రతినిధులు అమరా వేణు, పులకణం రాజేష్, ప్రసాద్, రవి సుధాకర్, క్లబ్ సభ్యులు సురేష్‌బాబుకు అభినందించారు.

వైసిపిని గద్దె దింపాలి

ప్రజాశక్తి - టంగుటూరు

ప్రకృతి వనరులను దోచుకుంటున్న జగన్‌రెడ్డి అండ్ కో వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని జనసేన కొండపి ఇన్‌ఛార్జి కనపర్తి మనోజ్ కుమార్ కోరారు. టంగుటూరు - కొండపి ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా, గుంతల పడి అధ్వానంగా ఉన్న రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ నిరసన తెలిపారు. జనసేన నాయకులు బడుగు నాగార్జున, రాజేష్, అత్యాల సురేష్, వరికూటి చిరంజీవి, రాజేష్, గూడా శశిభూషణ్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.


క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు

క్రిస్మస్ వేడుకల్లో డాక్టర్ పాలేటి

ప్రజాశక్తి - చీరాల

లోక రక్షకుడు ఏసుక్రీస్తు అని, ఆయన జన్మదినం సర్వ మానవాళికి పండుగ దినమని మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు అన్నారు. స్థానిక ఆనందపేటలో కాగితాల ఆనందరాజు, నక్క, ఆదం, సలగల వినోద్ నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలలో ఆయన మాట్లాడారు. దైవ ప్రసంగీకులు పాస్టర్ రత్న శేఖర్ ప్రార్థన నిర్వహించారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో డాక్టర్ పాలేటి రామారావు చేతుల మీదుగా కేకు కట్ చేసి భక్తులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో పాస్టర్ రత్నరాజు, ఎడ్ల ప్రసాద్, గర్నేపూడి వసంతరావు, ఎడ్ల సంపత్ పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన నేతలు

ప్రజాశక్తి - చీరాల


చంద్రబాబుతో పోగడదండ రవి

టిడిపి అధినేత చంద్రబాబు తుఫాను బాధితులను పరామర్శించేందుకు బాపట్ల జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా బాపట్ల టిడిపి కార్యాలయంలో చీరాలకు చెందిన విద్యావేత్త డాక్టర్ పోగడదండ రవికుమార్ కలిశారు. గతంలో తాను టిడిపి తరుపున చేసిన కార్యక్రమాలను బాబుకు వివరించారు. చంద్రబాబు మాట్లాడుతూ అప్పట్లో రామానాయుడు తోపాటు వచ్చి కలిసారని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీరాల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేసి ప్రస్తుతం పూర్తి సమయం పార్టీలో కొనసాగుతున్నానని వివరించారు. మీలాంటి వారి అవసరం సమాజానికి ఎంతో ఉందని టిడిపి ఇన్చార్జి కొండయ్యతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బాబు సూచించారు.

చంద్రబాబుతో సజ్జా


బాబుతో సజ్జా వెంకటేశ్వరరావు

టిడిపి చీరాల నియోజకవర్గ నాయకులు సజ్జా వెంకటేశ్వరరావు చంద్రబాబు పర్యటన సందర్భంగా పర్చూరులో కలిశారు. నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులను ఆయన దృష్టికి తీసుకెళ్లిన సందర్భంలో అందరూ కలిసి పనిచేయాలని చంద్రబాబు సూచించారు.

హ్యూమనిస్ట్ ప్లాటినం జూబ్లీ

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

ఈనెల 13నుంచి 17వరకు రాడికల్ హ్యూమనిస్ట్ ఉద్యమ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు సెంటర్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మేడూరి సత్య నారాయణ, కరి హరిబాబులు తెలిపారు. పర్చూరు రోడ్డు లోని రావిపూడి వెంకటాద్రి మీటింగ్ హాల్ రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్‌లో ఉత్సవాలు జరుగుతాయని అన్నారు. 13నుండి 15వరకు తెలుగులో, 16, 17తేదీల్లో ఇంగ్లీషులో ఉత్సవాలు జరుగుతాయని అన్నారు. తెలుగు లో జరిగే కార్యక్రమాలను కుర్రా హనుమంతరావు, మేడూరి సత్యనారాయణ, షేక్ బాబు, డాక్టర్ గుమ్మా వీరన్న, షేక్ దరియావలి, అడియాల శంకర్, శ్రీనివాసా చారి, ఆలూరి ప్రఫుల్ల చంద్ర లతో పాటు పలువురు హాజరు కానున్నారని తెలిపారు. రాడికల్ హ్యూమానిజం మీద ప్లాటినం జూబిలీ సావనీర్ ఆవిష్కరణ, వివిధ గ్రంథాల ఆవిష్కరణలు జరుగుతాయని తెలిపారు. ఉత్సవాలకు ఢిల్లీ ఎన్‌డి పాంచోలి, షియోరాజ్ సింగ్, భాస్కర్ సుర్, డెహ్రాడూన్ నుండి మహిపాల్ సింగ్, కోల్‌కత నుండి శ్రీనిపట్టతానం, కేరళ నుండి డాక్టర్ పి రాఘవన్ హాజరవుతారని తెలిపారు.

'తపాలా' ప్రైవేటీకరణ ఆపాలి

- ఐక్య ఉద్యమాలతో కాపాడుకోవాలి
- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగరావు

ప్రజాశక్తి-మార్కాపురం

కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు అన్నారు. ఐక్య పోరాటాలతో ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం గ్రూప్-సి, (ఎన్ఎఫ్‌పిఇ) 40వ ద్వైవార్షిక రాష్ట్ర మహాసభలు మార్కాపురంలోని మాధవి గ్రాండ్ ఇన్ ఫంక్షన్ హాల్‌లో ఇ శంకరనాయుడు అధ్యక్షతన ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ మహాసభల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సింగరావు మాట్లాడారు. నేటికీ మారుమూల ప్రాంతాలకు సైతం సేవలు అందిస్తున్న తపాలా శాఖను కేంద్రం ప్రయివేటీకరించాలనుకోవడం తగదని పేర్కొన్నారు. ప్రయివేటీకరణ ఆలోచనను గతంలో ఎన్ఎఫ్‌పిఇ పోరాటాలతో అడ్డుకుందన్నారు. మళ్లీ అదే ప్రయత్నంలో ప్రధాని మోడీ ఉన్నారని విమర్శించారు. తపాలా శాఖ ప్రయివేటీకరణను ప్రజా ఉద్యమంతో అడ్డుకోవాల్సిందేనన్నారు. ప్రయివేటీకరణ జరిగిందంటే అందులో దాచిన పేదల డబ్బుకు ప్రమాదమేనని హెచ్చరించారు. ప్రస్తుతం తపాలా శాఖలో రూ.5 లక్షల కోట్ల డిపాజిట్లు ఉన్నాయన్నారు. పోస్టల్‌తో పాటు విశాఖ ఉక్కు, ఇతర ప్రభుత్వ సంస్థలను కాపాడుకునేందుకు కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా ప్రజా సంఘాలను కలుపుకుని ఉద్యమించాలని పిలుపునిచ్చారు.



మార్కాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న పోస్టల్ ఉద్యోగులు

ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి పాల్గొని మాట్లాడారు. తపాలా శాఖలో తమతో ఏదైనా సమస్య తీరుతుందనుకుంటే తాము సహకరిస్తామని అన్నారు. నేటికీ తపాలా శాఖ సేవలు మరువలేమన్నారు. తపాలా శాఖను ఇంకా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎన్ఎఫ్‌పిఇ ప్రతినిధులు, నాయకులు, తపాలా ఉద్యోగులు వందలాదిగా మార్కాపురం పట్టణంలో ప్రదర్శన చేపట్టారు. అనంతరం జరిగిన మహాసభల్లో అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం గ్రూప్-సి కేంద్ర సంఘం నాయకులు శ్రావణ్ కుమార్, ఆర్ఎన్ శరత్‌కుమార్, అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం పోస్టుమేన్ అండ్ ఎంటిఎస్ కేంద్ర సంఘ కార్యదర్శి సిహెచ్ విద్యాసాగర్, అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం-జిడిఎస్ కేంద్ర సంఘ సహాయ కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర గ్రూప్-సి అధ్యక్షులు మహిందర్, పోస్టుమేన్ అండ్ ఎంటిఎస్ రాష్ట్ర సంఘ అధ్యక్షులు మురళీ, పోస్టల్ అండ్ ఆర్ఎంఎస్ కేంద్ర, రాష్ట్ర సంఘ నాయకులు డి మోహనరావు, కె వెంకటేశ్వర్లు, ఎన్ నాగేశ్వరరావు తదితరులు అతిథులుగా హాజరై ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం కక్ష పూరితంగా నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయీస్, అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం గ్రూప్-సి సంఘాల గుర్తింపు రద్దు చేసిన నేపథ్యంలో సంఘాల గుర్తింపు తిరిగి పునరుద్ధరించే వరకు పోరాటాలను ఉధృతం చేయాలని కోరారు. ఈ మహాసభలకు మార్కాపురం డివిజనల్ సూపరింటెండెంట్ కె శ్రీనివాసు హాజరై మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం మహాసభలకు హాజరైన డెలిగేట్స్ గత రెండేళ్లలో జరిగిన పోరాట కార్యక్రమాలను చర్చించారు. ఈ మహాసభల ఏర్పాట్లను రిసెప్షన్ కమిటీ చైర్మన్ ఎన్ రమణారెడ్డి, రిసెప్షన్ కమిటీ జెనరల్ సెక్రెటరీ బి శ్రీధర్‌బాబు పర్యవేక్షించారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిహెచ్ వినోద్

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కనిగిరి

ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా 45వ మహాసభలు డిసెంబర్ 12,13 తేదీల్లో ఒంగోలు నగరంలో జరుగుతాయని ఆ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్, కనిగిరి కార్యదర్శి మధు కోరారు. స్థానిక సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ కనిగిరి కమిటీ సమావేశం ఆదివారం ఉదయం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ మాట్లాడుతూ అధ్యయనం, పోరాటం నినాదంతో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా 45వ మహాసభ నిర్వహిస్తుందన్నారు. గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించు కొనేందుకు, ప్రకాశం జిల్లా విద్యారంగ అభివృద్ధికి అవసరమైన తీర్మానాలను నిర్ణయించడానికి ఈ మహాసభలు వేదిక కానున్నాయన్నారు. ఈ మహాసభలకు జిల్లాలోని ముఖ్యమైన విద్యార్థి నాయకులు పాల్గొంటారని తెలిపారు.

ఘనంగా మానవ హక్కుల దినోత్సవం

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమం పాఠశాలలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ 1948 డిసెంబర్ 10వ తేదీన ఏర్పడిన ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో 'అంతర్జాతీయ మానవ హక్కుల ఒప్పందం' తీర్మానం చేసినట్లు తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ, హక్కుల అణచివేత లేని సమాజ నిర్మాణం కోసం నిరంతరం సాగాల్సిన కృషికి గుర్తుగా డిసెంబర్ 10న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించుకుంటున్నామని తెలిపారు. మనుషులందరికీ పుట్టుకతోనే స్వేచ్ఛ, స్వీయ భద్రత, భావ ప్రకటన స్వేచ్ఛ హక్కుగా ఉంటాయని స్పష్టం చేశారు. చట్టం ముందు అందరూ సమానులేనని పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు పాశం పిచ్చయ్య మాట్లాడుతూ మానవ హక్కులను ఉల్లంఘించిన వారికి చట్ట ప్రకారం శిక్ష పడుతుందని అన్నారు. భ్రూణహత్యలు, బాల్య వివాహాలు,



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ గఫార్ తదితరులు

మానవ అక్రమ రవాణా, దళితులపై దాడులు జరగకుండా అడ్డుకున్నప్పుడే మానవ హక్కులను పరిరక్షించినట్లవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యం, సమాజంలో జీవించే హక్కులే మానవ హక్కులని తెలిపారు. ఈ హక్కులను స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా సమాజంలో అట్టడుగున ఉన్న పేద, బలహీనవర్గాలకు ప్రయోజనం కల్పించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ, విద్యా హక్కు, జీవించే హక్కు, రక్షణ హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యపు హక్కులపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవిచంద్ర, న్యాయవాది షాహిద్, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

కందిపప్పు ఎత్తేశారు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం



యర్రగొండపాలెం నియోజకవర్గంలోని యర్రగొండ పాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల్లో డిసెంబర్ నెల కోటా కందిపప్పు కార్డుదారులకు పంపిణీ చేయలేదు. కాగా డిసెంబర్ కోటాలో జిల్లా వ్యాప్తంగా 666.92 టన్నుల కందిపప్పు అవసరం కాగా కేవలం 200 టన్నులు మాత్రమే కందిపప్పును సరఫరా చేసినట్లు జిల్లా అధికారులు తెలిపారు. వాటిని అరకొరగా సర్దుబాటు చేసుకున్నట్లు పేర్కొన్నారు. కాగా యర్రగొండపాలెం మండలంలో 43 రేషన్ షాపుల పరిధిలో 20 వేల రేషన్ కార్డులు ఉన్నాయి. పుల్లలచెరువు మండలంలో 42 రేషన్ షాపుల పరిధిలో 17 వేల రేషన్ కార్డులున్నాయి. అలాగే త్రిపురాంతకం మండలంలో 35 రేషన్ షాపుల పరిధిలో 19 వేల రేషన్ కార్డులు ఉన్నాయి. ఈ రేషన్ కార్డులకు గాను కనీసం ఒక్కరికి కూడా డిసెంబర్ నెలలో కందిపప్పు సరఫరా కాలేదు. దీంతో బయట మార్కెట్‌లో కేజీ రూ. 190లకు కొనుగోలు చేయలేక పేదలు పప్పుకు దూరమయ్యారు. దీనికి తోడు ఈ ప్రాంతంలో ఎక్కువగా దళితులు ఉన్నారు. వారంతా క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకుంటారు. అయితే పండుగకు కూడా కందిపప్పు సరఫరా చేయకపోవడం పట్ల వారు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కార్డుదారులెవరికీ పంపిణీ చేయకుండా కందిపప్పును ఎత్తేశారంటూ ఆరోపిస్తున్నారు. ఈ విషయమై యర్రగొండపాలెం సివిల్ సప్లై గోదాము ఇన్‌ఛార్జి అన్నపురెడ్డి తిరుపతిరెడ్డిని వివరణ కోరగా డిసెంబర్ నెలకు కందిపప్పు అలాట్‌మెంట్ కాలేదని,అందుకే రేషన్ షాపుల ద్వారా పంపిణీ కాలేదని చెప్పారు.


విజయ కుమార్ భౌతికాయానికి నివాళులర్పిస్తున్న మంత్రి సురేష్

విజయ కుమార్‌కు మంత్రి సురేష్ నివాళి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు సన్నెపోగు విజయకుమార్(60) అనారోగ్యంతో ఆదివారం యర్రగొండపాలెంలోని ఇజ్రాయేలు పేటలో గల ఆయన స్వగృహంలో మృతి చెందారు. ఆయన మృతదేహానికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, జడ్పి కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్ బాషా, వైసీపీ మండల కన్వీనర్లు కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, సింగారెడ్డి పోలిరెడ్డి, సర్పంచ్‌లు రామావత్ అరుణాబాయి, కర్నాటి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ డాక్టర్ మన్నె రవీంద్ర, మాజీ ఏఎంసి చైర్మన్ చేకూరి ఆంజనేయులు, నాయకులు తోటా మహేష్ నాయుడు, షేక్ జిలాని, షేక్ ఇస్మాయిల్, మండల పరిషత్ అధికారులు పాల్గొని ఆయన భౌతికాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పెద్ద కుమారుని వైద్యం వైద్య శిబిరం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం: ప్రకాశం, నంద్యాల జిల్లాల సరిహద్దులోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో గల పెద్ద చెరువు చెంచుగూడెంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. గిరిజనులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. చిన్నారులకు, గర్భిణులకు వ్యాక్సిన్‌లు వేశారు. రక్తహీనతతో బాధపడుతున్న రోగులకు ఐరన్ మాత్రలు, టానిక్‌లు, ప్రొటీన్ పౌడర్లు అందజేశారు. వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. దోమలు కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆ మార్గం గుండా శ్రీశైలం వెళ్లే భక్తులకు కూడా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగలక్ష్మి, సబ్ డిఎఫ్‌వో రామ్‌సింగ్, ల్యాబ్ టెక్నీషియన్ కరుణాకర్, వైద్య సిబ్బంది నలగాటి వెంకట్రామయ్య నాయుడు, సమ్మక్క, మౌనిక, జడ్డు దేవదానం తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగే ధ్యేయం: ఉగ్ర

మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరానికి స్పందన • 306 మందికి కంటి వైద్య పరీక్షలు • 185 మంది ఆపరేషన్‌కు ఎంపిక

ప్రజాశక్తి-కనిగిరి

పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. తన ఆధ్వర్యంలో మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించగా విశేష స్పందన లభించింది. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య శిబిరం జరిగింది. జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో నిర్వహించిన వైద్య శిబిరంలో మొత్తం 306 మంది పాల్గొన్నారు. వారందరికీ బీపీ, షుగర్ పరీక్షలతో పాటు కంటి వైద్య పరీక్షలు చేశారు. కంటి సమస్యలతో ఉన్నవారికి శంకర కంటి ఆసుపత్రి వైద్యులు రుతూజ పాటిల్, సోనాలి బెహ్రా కంటి పరీక్షలు చేసి అవసరం అయిన 165 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఆపరేషన్‌కు ఎంపికైన వారిలో మొదటి విడతగా ఆదివారమే 50 మందిని


వృద్ధులకు నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్న శంకర నేత్రాలయ వైద్యులు

పెదకాకాని శంకర కంటి ఆసుపత్రికి ఉగ్రనరసింహారెడ్డి ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనంలో తరలివెళ్లారు. మిగిలినవారు ఈనెల 12న 60 మంది, 13వ తేదీ 65 మంది ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లేందుకు ఏర్పాటు చేశారు. క్యాంపునకు వచ్చిన వృద్ధులను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, టీడీపీ నాయకులు పరామర్శించారు.


వృద్ధులను పరామర్శిస్తున్న డాక్టర్ ఉగ్ర

ఐటీడీపీ కో-ఆర్డినేటర్లు మార్నేని రామకృష్ణ, మద్దిశెట్టి రమాదేవి, మువ్వ రంగసాయి, కూడలి రోశయ్య, నారపరెడ్డి వెంకటరెడ్డి, ఖాజా హనుమంతరావు, నాగరాజు, రాజా, దశరథ, బ్రహ్మయ్య, శరత్, మధు, మహేంద్ర, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనపై ఆమంచి విమర్శలు

• పరామర్శ పేరుతో రాజకీయ యాత్రని ఆరోపణ • వ్యవసాయంపై చంద్రబాబుకి చిత్తశుద్ధి లేదు • మాజీ ఎంఎల్ఎ, వైసిపి ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్

ప్రజాశక్తి - పర్చూరు

తుఫాను ధాటికి నష్టపోయిన రైతులకు పరామర్శ పేరుతో టిడిపి అధినేత చంద్రబాబు చేసిన పర్యటనపై పర్చూరు వైసిపి ఇంచార్జి ఆమంచి కృష్ణమోహన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. చంద్రబాబు రాజకీయ లబ్ది కోసమే యాత్ర చేశారని ఎద్దేవా చేశారు. స్థానిక వైసిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. చంద్రబాబుకి వ్యవసాయంపై చిత్తశుద్ధి లేదని అన్నారు. ఇలాంటి విపత్తులు వస్తే తాను ఏం చేసేవాడో చెప్పకుండా అకారణంగా ప్రభుత్వంపై బురద జల్లడం మంచిది కాదన్నారు. ఒకే ప్రాంతంలో 14సెంటీమీటర్ల వర్షపాతం నమోదైతే వరదలు రాకుండా ఎలా ఉంటాయని ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న డ్రైనేజ్ సామర్థ్యం 39వేల క్యూసెక్కులైతే ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు 97వేల క్యూసెక్కుల వర్షపు నీటి ప్రవాహం వచ్చిందని వివరించారు. ఇలాంటి సమయంలో ఎవరైనా ఏమి చేయగలరని ప్రశ్నించారు. ఇది ప్రకృతి విపత్తు తప్ప మరేదీ కాదని అన్నారు. వరదలు వచ్చినప్పుడు చంద్రబాబు ఏమైనా ఆకాశంలో కట్టలేసాడా అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చంద్రబాబు హయాంలో



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఆమంచి కృష్ణమోహన్

క్రాప్ ఇన్సూరెన్స్ ఐదు సంవత్సరాలకు రూ.కోటి ఇస్తే జగన్ ప్రభుత్వం నాలుగు ఏళ్లలోనే రూ.30కోట్లు ఇచ్చిందని చెప్పారు. టీడీపీ ప్రభుత్వం రైతులకు మూడేళ్ల తర్వాత నష్టపరిహారం చెల్లిస్తే వైసిపి ప్రభుత్వం రెండు నెలల్లోనే పరిహారం అందించేటట్లు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. శవాలపై పేలాలు ఏరుకున్నట్లు తుఫాను రైతులను పరామర్శించ కుండా చంద్రబాబు రాజకీయ ప్రసంగాలు చేశారని అన్నారు. నియోజకవర్గంలో 80వేల ఎకరాల్లో 75వేల ఎకరాలు చంద్రబాబు సామాజిక వర్గానికి చెందిన వారిదేనని తెలిపారు. ఆ భూమిని చిన్న, సన్నకారు రైతులు తలా కొంచెం కౌలుకు సాగు చేసుకుంటున్నారని తెలిపారు. వారు సాగుచేయక పోతే ఆ భూమంతా బీడుపడి పోయేదని తెలిపారు. ఇప్పుడు వచ్చిన వరదలకు సామాన్య రైతులు బలయ్యారు తప్ప భూస్వాములకు ఏమి కాలేదని వివరించారు. సామాన్య రైతులపై జాలిచూపి కౌలు తగ్గించుకోండని, మీరు భూస్వాములకు చెప్పగలరాని ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి నష్టం జరిగిందని రైతు లెవరైనా ఫిర్యాదు చేశారాని ప్రశ్నించారు. గతంలో లా కాకుండ వైసీపీ ప్రభుత్వం నేరుగా కౌలు రైతుల ఎకౌంట్లోనే డబ్బులు జమచేయడం జరుగుతుందని చెప్పారు. వరదలొస్తే గాల్లో తిరగకుండా ఇంకెక్కడ తిరుగుతారని అన్నారు. ప్రభుత్వం 80శాతం సబ్సిడీకి విత్తనాలు సరఫరా చేయబోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు షేక్ బాబుల్లా, ముప్పాళ్ల రాఘవయ్య, నూతలపాటి బలరాం, కోట శ్రీనివాసరావు, జువ్వా శివరాంప్రసాద్, గోరంట్ల శివకుమారి, తులసి నాగమణి, బిరుదు నాగేంద్రం, నాగేశ్వరరెడ్డి, కంచెనపల్లి రమేష్, ఆకుల హేమంత్, జంగా అనీల్, గాదె సురేష్, భాగ్యరావు, పాలేరు వీరయ్య, కూరాకుల ఇస్సాకు, కట్టే ప్రభుదాసు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో గొట్టుముక్కల బాలాజీ

12న అగ్రిగోల్డ్ బాధితుల ధర్నా

ప్రజాశక్తి - భట్టిప్రోలు

సిఎం జగన్మోహన్‌రెడ్డి అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీ మేరకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న రేపల్లె తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా జరుగుతుందని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ అసోసియేషన్ వేమూరు ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ తెలిపారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేను ఉన్నాను. నేను విన్నాను అంటూ అగ్రిగోల్డ్ బాధితులకు తాను అధికారంలో ఒక రంగానే న్యాయం చేస్తానని నమ్మబలికి జగన్మోహన్‌రెడ్డి నేటికీ న్యాయం చేసిన దాఖలాలు లేవని అన్నారు. అధికారం చేపట్టిన వారం రోజుల్లోగా అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తానని చెప్పిన సిఎం మాట తప్పిన దృష్ట్యా ఈనెల 12న జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో బాధితులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు పి నాగఆంజనేయులు, షేక్ మొహిదీన్, శ్రీనివాసగుప్తా, ఉమామహేశ్వరరావు, లక్ష్మీ, పద్మ పాల్గొన్నారు.



భూమిపూజలో ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

శంకుస్థాపనలో ప్రముఖులు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

మండలంలోని గంగవరం శ్రీ గంగ పార్వతీ సమేత భీమలింగేశ్వరస్వామి, శ్రీ కోదండ రామస్వామి దేవాలయాల పునః నిర్మాణ కార్యక్రమానికి ఆదివారం శంఖుస్థాపన అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీశైలం నుండి వేద పండితులు శంకుస్థాపన చేశారు. కరి శ్రీనివాసరావు దంపతులు హెూమం, పూజల్లో అగ్రభాగాన నిలిచి జరిపించారు. స్థానిక మంచి నీటి చెరువు నుండి మహిళలు బిందెలతో నీటిని తీసుకు వచ్చి శంకుస్థాపనకు వినియోగించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పూజల్లో పాల్గొన్నారు. వేద పండితులు సాంబశివరావును ఆశీర్వదించారు. అనంతరం అన్నదానం, అయ్యప్ప స్వాముల భజనలు చేపట్టారు. కార్యక్రమంలో నిర్వహణ కమిటీతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు సోషల్ జస్టిస్‌పై సదస్సు

ప్రజాశక్తి - చీరాల

స్థానిక ఎన్‌జిఒ భవనంలో నేడు ఉదయం 10గంటలకు షాడోస్ స్వచ్ఛంద సేవా సంస్థ సీఈఓ డాక్టర్ ఏ డేవిడ్ సన్ సాల్మన్ ఆధ్వర్యంలో రాజా సాల్మన్ నేతృత్వంలో రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషనర్ శామ్యూల్ జోనాథన్ రైట్ ఫర్ ఇన్ఫర్మేషన్ యాక్ట్, సోషల్ జస్టిస్ అనే అంశాలపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నారని రాజా సాల్మన్ పేర్కొన్నారు. ఈ సదస్సులో షాడోస్ డైరెక్టర్ రాజా సాల్మన్, తహశీల్దారు జె ప్రభాకరరావు మాట్లాడుతారని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎస్ఐ

ప్రజాశక్తి - పిసిపల్లి

మండలంలో ఎక్కడైనా అసాంఘిక చర్యలు, అవాంఛనీయ సంఘటనలు జరిగితే తమ దృష్టికి తీసుకొనిరావాలని పిసిపల్లి ఎస్ఐ జి కోటయ్య అన్నారు. పిసిపల్లి ప్రధాన కూడలిలో గ్రామస్తులతో మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు 100 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం తెలపాలని అన్నారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసుల విధుల గురించి అవగాహన కల్పించారు.

కాపు విద్యార్థుల అభ్యున్నతికి కృషి

ప్రజాశక్తి - బాపట్ల

నిరుపేద కాపు విద్యార్థుల విద్యాభివృద్ధికి కాపు సేవా సంఘం కృషి చేస్తోందని మాజీ ఎంఎల్‌సి అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. సూర్యలంక తీరంలో ఆదివారం జరిగిన కాపు వన సమారాధనలో ఆయన మాట్లాడారు. కాపు సామాజిక వర్గంలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.12లక్షల 44వేలు విద్యా పురస్కారాలు అందజేశారు. మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, నల్లమోతువారిపాలెం ఎంపిటిసి తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎక్కడా లేని విధంగా పేద విద్యార్థులను విద్యాపరంగా ప్రోత్సాహం చేందుకు పెద్ద ఎత్తున విద్యా పురస్కారాలు అందజేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో కాపు సేవా సంఘం అధ్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాసరావు, పర్వతరెడ్డి



పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్న అన్నం సతీష్

భాస్కరరావు, కొటికలపూడి సురేష్, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, అంజనేష్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నరాలశెట్టి ప్రకాశరావు, సీనియర్ కాపు నాయకులు అంబటి మురళి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ జిట్టా ప్రమీలరాణి, సీనియర్ మహిళా కాపు నాయకురాలు గుంటుపల్లి తులసికుమారి, దమ్మనవారిపాలెం సర్పంచి వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న సిఐ శ్రీనివాసులు

అప్రమత్తంగా ఉండాలి : సిఐ

ప్రజాశక్తి - బాపట్ల

సైబర్ నేరాల పట్ల ప్రజలు, యువత అవగాహన కలిగి ఉండాలని పట్టణ సిఐ యు శ్రీనివాసులు అన్నారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద సైబర్ జాగరూక దివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచిత వ్యక్తులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కైవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించ వద్దని సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ విక్టర్, జగన్, కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి - దర్శి

అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి సిఎం సహాయనిధి చెక్కులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా నంబూరి అప్పలోముకు రూ.3.50లక్షలు, పాశం వెంకటలక్ష్మీ రూ.3.50లక్షలు, మొదుల్లా వెంకటసుబ్బారెడ్డికి రూ.6.50లక్షల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, పిడిఎఫ్ డవలప్‌మెంట్ జిల్లా అధ్యక్షులు సైదా, ముండ్లమూరు ఎంపిపి సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, తూర్పువెంకటాపురం పిఏసి ఛైర్‌పర్సన్ బత్తినేని వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ వీసీ రెడ్డి, నాయకులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, టౌన్‌పార్టీ అధ్యక్షులు కత్తికోట హరీష్, జయసింహ పాల్గొన్నారు.

ఆర్ఎంపిల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - పొదిలి

గ్రామీణ ప్రాంతాలలో పేదలకు ప్రాథమిక చికిత్స అందించడంలో ఆర్ఎంపి వైద్యుల సేవలు అభినందనీయమని ఒంగోలు ఎస్ఆర్ వైద్యశాల ఎమ్‌డి డాక్టర్ కిరణ్ అన్నారు. స్థానిక కళ్యాణ మండపంలో ఎస్ఆర్ వైద్యశాల ఆధ్వర్యంలో పొదిలి, మర్రిపూడి, కొనకనమిట్ల, బేస్తవారిపేట మండలాల ఆర్ఎంపి, పిఎంపి వైద్యుల ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. ప్రాథమిక చికిత్స, అత్యవసర పరిస్థితులపై అవగాహన కల్పించారు. డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కిషోర్, గైనకాలజిస్టు సాయినేహ, ఇమాంసా, నారాయణ, బాలాజీ, భాస్కర్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

ప్రజాశక్తి - శింగరాయకొండ

స్థానిక గీతం హైస్కూల్‌లో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరు కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పూర్ణిమదేవి మాట్లాడుతూ మానవ మనుగడకు, గౌరవప్రదమైన జీవితానికి, వారి రక్షణకు భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సీనియర్ న్యాయవాది సన్నెబోయిన శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రాథమిక హక్కులతో పాటుగా చిన్నారులు కోసం రాజ్యాంగంలో పొందుపరిచిన బాలల హక్కుల్లో అభివృద్ధి హక్కు, జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, భావ ప్రకటన హక్కు ద్వారానే నేడు దేశవ్యాప్తంగా ఉచిత నిర్బంధ విద్యా విధానం అమలవుతుందన్నారు.



సభలో మాట్లాడుతున్న జడ్జి పూర్ణిమదేవి

కార్యక్రమంలో ప్రభుత్వ సహాయ న్యాయవాది హరి కోటేశ్వరరావు, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా ఛైర్మన్ సయ్యద్ జిలాని బాషా, గీతం హైస్కూల్ నిర్వాహకులు తాజుద్దీన్, కోర్టు సిబ్బంది శివన్నారాయణ, రవి, కానిస్టేబుల్ శ్రీహరి, న్యాయసేవా సహాయకుడు పంతగాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పర్యాటలకు అల్పాహారం పంపిణీ

ప్రజాశక్తి - బాపట్ల

కార్తీకమాసం చివరి ఆదివారం కావడంతో సూర్యలంక బీచ్‌లో సముద్ర స్నానాలకు విచ్చేసే పర్యాటకులకు అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు. బీచ్ వద్ద ఫౌండేషన్ ఏర్పాటు చేసిన అల్పాహార పంపిణీని ఎంఎల్ఎ కోన రఘుపతి ఆదివారం ప్రారంభించారు. సుమారు 5వేల మంది పర్యాటకులకు అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సెటిలర్ కళ్ళం హరినాధరెడ్డి, ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, చీమలదిన్నె నారాయణ, చేజర్ల సతీష్, ఆరుమళ్ళ సుధాకరరెడ్డి, గొర్ల ఆంజనేయ



భోజనం వడ్డిస్తున్న ఎంఎల్ఎ కోన రఘుపతి

ప్రసాద్, వీరేష్, రామాంజనేయ కుమార్, నక్కా వీరారెడ్డి, నాగరాజు, కన్నామామిడయ్య పాల్గొన్నారు.



నరేంధ్రవర్మ సమక్షంలో టిడిపిలో చేరిన వైసిపి కార్యకర్తలు

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - బాపట్ల

వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన చూడలేక పిట్టలవానిపాలెం మండలం అల్లూరు గ్రామానికి చెందిన 12మంది వైసిపి కార్యకర్తలు టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో టిడిపిలో చేరుతున్నట్లు ఆదివారం ప్రకటించారు. వైసీపీ కార్యకర్తలను కూడా ఆ పార్టీ నాయకులు పట్టించుకోవడం లేదని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చాక పార్టీ కోసం కష్టపడే నాయకులు, కార్యకర్తలను గుర్తించి సమచిత స్థానం కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు అఫ్జల్, సాంబరాజు, వెంకటపతి రాజు, నాగరాజు, కృష్ణా, మేకా సుబ్బారావు, శ్రీధర్ వర్మ పాల్గొన్నారు.



అన్నా క్యాంటిన్‌లో భోజనం వడ్డిస్తున్న టిడిపి నేతలు

అన్న క్యాంటీన్‌కు 400 రోజులు

ప్రజాశక్తి - బాపట్ల

స్థానిక టిడిపి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటిన్ 400 రోజులు పూర్తి చేసుకుందని టిడిపి ఇన్‌చార్జి వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు. నిరంతరాయంగా పేదల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో తాము అన్న క్యాంటిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజూ 330 మందికి అన్న వితరణ చేస్తున్నట్లు తెలిపారు.



షాలేంరాజును సన్మానిస్తున్న చర్చి ప్రతినిధులు

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు (అమృతలూరు)

అమృతలూరు మండలం మూల్పూరు గ్రామంలో ఏఈఎల్‌సి చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఆదివారం జరిగాయి. ఈ వేడుకలకు గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి శాలెం రాజు హాజరై క్రిస్మస్ స్టార్‌ను వెలిగించారు. చర్చి అభివృద్ధికి తమ ఫౌండేషన్ ద్వారా రు.1.25లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సంఘ సభ్యులు శాలెం రాజును శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బందెల సురేష్, నల్లూరు రవి, పచ్చికళ్ళ అనిల్, ఎలిసెర్ల సురేష్, నల్లూరి సురేష్, సీతయ్య, దేవరకొండ నాని, కంచర్ల నాని పాల్గొన్నారు.

నిత్యవసర సరుకుల పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు (వేమూరు)



నిత్యావసర సరుకులు అందజేస్తున్న భానుప్రకాష్

వేమూరు మండలం చావలి గ్రామంలో తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు ఇబ్బంది పడుతున్న పేదలకు వైసీపీ నాయకులు బియ్యం, నిత్యవసర సరుకులను అందజేశారు. వేమూరు పిఎసిఎస్ చైర్మన్ గాజుల భాను ప్రకాష్ ఆధ్వర్యంలో దళితవాడలోని మహిళలకు సహాయాన్ని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తరఫున అందజేసినట్లు తెలిపారు. గ్రామంలోని లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు వర్షాలకు నీరు నిలబడి ఉపాధి కోల్పోయిన దృష్ట్యా ఒక్కొక్కరికి 25కిలోల బియ్యం, రెండు కేజీల కందిపప్పు, కేజీ నూనె చొప్పున అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్ఓ మదన్ మోహన్ పాల్గొన్నారు.

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - కొల్లూరు



విలేకర్ల సమావేశంలో మాజీ మంత్రి ఆనందబాబు

పంటలు దెబ్బతిన్న రైతులను ఎలాంటి షరతులు లేకుండా ఆదుకోవాలని మాజీ మంత్రి నక్క ఆనందబాబు కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వ చేతకాని తనం వల్ల రాష్ట్రంలో వరి వేసిన రైతులు దాదాపుగా 90శాతం పూర్తిగా నష్టపోయారని అన్నారు. పంట నష్ట పోయిన పొలాలను చంద్రబాబు పరిశీలించి రైతన్నను ఓదార్చారని అన్నారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండ కట్టారు. ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వదిలించుకోవాలని అన్నారు. పంట నష్టం జరిగిన తరువాత ఇంతవరకు ఎనుమురేషన్ చేయలేదని అన్నారు. ఏ పంట ఎంత నష్టం జరిగిందో కనీస అవగాహన కూడా లేకుండా ఉందని అన్నారు. సిఎం జగన్‌కు బంగాళదుంపకి, ఉల్లిపాయకి తేడా తెలియ దని అన్నారు. రైతులు పండించే పంటలు తెలుస్తాయా అని ప్రశ్నించారు. ఖరీఫ్, రబి అంటే తెలియని సిఎం మనలను పాలిస్తున్నారని అన్నారు. పంటకు నష్టపరిహారం అందించాలని, క్రాప్ ఇన్సూరెన్స్ పరిస్థితి ఏమిటో తెలియకుండా ఉందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి మైనేని మురళీకృష్ణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కనకాల మధుసూదన ప్రసాద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు రక్షణ : జేడీశీలం

ప్రజాశక్తి - అద్దంకి



కార్యకర్తల సమావేశంలో మాజీమత్రి జెడి శీలం

కాంగ్రెస్ అధికారానికి వస్తేనే పేదలు, బడుగు, బలహీన వర్గాలకు స్వాంతన చేకూరుతుందని కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడి శీలం మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని కోరారు. పేదలు అన్ని విధాల ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు మంచి పథకాలను ప్రవేశపెడుతుందని అన్నారు. మన పక్కనున్న తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఆ ఉత్సాహంతో పనిచేసి మన రాష్ట్రంలో బలమైన నాయకులను సిఎంగా కూర్చో పెట్టాలని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు కమిటీలను ప్రకటించారు. ఈ సమావేశంలో పిసిసి ఉపాధ్యక్షుడు శ్రీపతి ప్రకాష్, డిసిసి అధ్యక్షుడు గంటా అంజిబాబు, పీసీసీ సభ్యులు కోరే సురేంద్రనాధ్, మాజీ సర్పంచ్ చెన్నుపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జాగర్లమూడి హనుమయ్య, వై నాగయ్య, కబలా సుబ్రహ్మణ్యం, వై శ్రీనివాసరావు యాదవ్, సురేష్ బాబు పాల్గొన్నారు. ఒంగోలు పట్టణంలోని ప్రముఖ వైద్యులు . సింగు విజయరాఘవరావు కాంగ్రెస్‌కు తన సంఘీభావం ప్రకటించారు. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చెయ్యాలని కోరారు.

అంబేద్కర్‌ను అవమానించిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి - బాపట్ల



అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్న నేతలు

పొన్నూరు పట్టణ ఐలాండ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద అవమానకరంగా ప్రవర్తించిన వ్యక్తిని వెంటనే శిక్షించాలని కోరుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ గుదే రాజారావు ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద పలు సంఘాలతో కలిసి ధర్నా ఆదివారం చేశారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అంబేద్కర్ విగ్రహాలు అవమానించే వ్యక్తులను కఠినమైన శిక్షలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కల్పించాలని నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాల మహా నాడు అధికార ప్రతినిధి శీలం రోజన్ బాబు, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ కోలా శరత్ బాబు, జనసేన అధ్యక్షులు దాసరి ఏసుబాబు, దాసరి సుధాకర్, దాసరి రవి, మెరుగు మరియదాసు, కలంపురి రాజేష్, చేగూడి శశి బాబు, ప్యార్లి చందు పాల్గొన్నారు.

అరటి తోటలను పరిశీలించిన గొట్టిపాటి

ప్రజాశక్తి - సంతమాగులూరు



అరటి తోటలు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ గొట్టిపాటి రవి

ఈ – క్రాప్ నమోదుతో సంబంధం లేకుండ రైతులకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ డిమాండ్ చేశారు. మండలం లోని చవిటిపాలెం, తంగేడి మల్లి గ్రామాల రైతులకు చెందిన మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న అరటి, మిర్చి, పొగాకు, వరి, వంగతోటలను ఆదివారం పరిశీలించారు. తుఫాను ప్రభావంతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. అందులో ఎస్సీ సామాజిక రైతులు ఎక్కువ మంది ఉన్నారని అన్నారు. ఎక్కువ మొత్తంలో పెట్టుబడులు పెట్టి తీరా పంట చేతి కందే సమయంలో తుఫాను ప్రభావం వల్ల నష్టపోయారని అన్నారు. ఉల్లిగడ్డకు, ఆలుగడ్డకు తేడా తెలియని జగన్‌రెడ్డి సిఎంగా ఉండటం ప్రజల దురదృష్టం అన్నారు. పంట నష్టంలో నిబంధనలు పక్కనపెట్టి రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో ధూపాటి ఏసోబు, తేలప్రోలు రమేష్, వాసురెడ్డి, మాదాల సుబ్బారావు, ఉమా పాల్గొన్నారు.

పుల్లల చెరువులో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

ప్రజాశక్తి - పుల్లలచెరువు

వికసిత్ భారత సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా పుల్లలచెరువు మండల కేంద్రం సచివాలయం–1 పరిధిలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మరియదాసు, ఏపిఎం వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి బాలునాయక్, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శివలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్యశాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



ఆర్‌టిఐ బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న నేతలు, ప్రతినిధులు

మానవహక్కులతో సాధికారత

ప్రజాశక్తి - బాపట్ల

మానవ హక్కులు ప్రజలకు సాధికారతను ప్రసాదిస్తాయని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు. 75వ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా టౌన్ హాల్‌లో ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో మానవ హక్కుల ప్రచార ప్రతులను విడుదలచేశారు. ప్రతి మానవుడు గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి మానవ హక్కులు దోహద పడతాయని అన్నారు. పుట్టుకతో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అందరికీ లభిస్తాయని అన్నారు. జాతి, మత, కుల, లింగ బేధాలు లేకుండా చట్టం ముందు అందరూ సమానులేనని అన్నారు. పుట్టుకను బట్టి ఎవరికి ప్రత్యేక హక్కులు ఉండవని అన్నారు. ఐక్యరాజ్య సమితి 1948డిసెంబర్ 10న మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన విడుదల చేసినట్లు తెలిపారు. వెట్టి చాకిరి, బానిసత్వం వంటి ఇతర వివక్షలకు తావు లేకుండా జీవించే హక్కు ఉందని అన్నారు. ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా మానవ హక్కుల వజ్రోత్సవాలు జరుపు కుంటున్నట్లు తెలిపారు.

విశ్రాంత ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి - పంగులూరు



తానికొండ ఏలియ

విశ్రాంత ఉపాధ్యాయుడు, తెలుగు మేడం తానికొండ పద్మినీ దేవి భర్త తానికొండ ఏలియా(67) ఆదివారం ఉదయం మరణించాడు. గత కొంత కాలంగా గుండె, మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్న ఆయన శనివారం మధ్యాహ్నం వరకు బాగానే ఉన్నాడు. శనివారం సాయంత్రం ఒకసారిగా ఆయాసం రావడంతో ఆయనను ఇంకొల్లులోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించాడు. మండలంలోని కోటపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 2016లో ఉపాధ్యాయుడుగా ఉద్యోగ విరమణ పొందారు. అప్పటి నుండి ఇంటి దగ్గరే ఉంటున్నారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కాగా 16 రోజుల క్రితం రెండవ కుమారునికి వివాహం చేశారు. మృతుడు ఏలియా భార్య పద్మినిదేవి ప్రస్తుతం ఇంకొల్లు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో తెలుగు పండిట్‌గా పనిచేస్తున్నారు. ఆయన మృతదేహానికి పలువురు నివాళులు అర్పించారు. సోమవారం ఉదయం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

కార్తీక వనభోజనాలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు (చుండూరు)



పూజల్లో నక్క ఆనందబాబు

చుండూరు మండలం దుండిపాలెంలో జరిగిన వన సమరాదన కార్యక్రమంలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక మాసం ప్రజలందరికీ సామూహిక ఐక్యతను కలుగజేస్తుందని పేర్కొన్నారు.

ఇంకొల్లు : స్థానిక నాగుల చెరువు కట్ట ఉత్తరం వైపున ఉన్న వినాయక గుడి వద్ద కార్తీక వనభోజనాలు గుడి నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. భీమేశ్వర స్వామి ఆలయంలో భజన సమాజం ఆధ్వర్యంలో కార్తీక వన భోజనాలు ఆలయంలో మంగళవారం నిర్వహిస్తున్నట్లు భక్త మండలి తెలిపారు. కార్తీక మాసం పురస్కరించుకొని ప్రతిరోజు భజన కార్యక్రమాలు ప్రముఖ సంగీత విద్వాంసు డు మదినేని ప్రతాప్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

విద్యార్థులకు పతకాలు

కొండపి : 26వ జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో కొండపి విద్యార్థులు 19 పతకాలు సాధించినట్లు 8వ డాన్ వై.మారుతీప్రసాద్ తెలిపారు. ఒంగోలు అంబేద్కర్ భవన్‌లో రెండు రోజులపాటు తైక్వాండో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. కట్టావారిపాలెం మనఊరి వికాసం, కొండపి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో సాద్‌విన్‌తేజ, చరణ్‌తేజ, బాలుశంకర్ బంగారు పతకాలు సాధిం చారన్నారు. ప్రకాశ్, నాని, దత్తు, భరత్, ప్రవీణ్, మదు, అభినాష్, శిరి వెండి పతకాలు, ధనుష్, విజయ్, దానుబ్రహ్మేంద్ర, స్వేతన్, ద్వారక్, భార్గవ్, చందన, జాహ్నవి కాంస్య పతకాలు సాధించినట్లు మారుతీ ప్రసాద్ తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

చీమకుర్తి : రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ యు-14 హాకీ పోటీలకు చీమకుర్తిలోని విద్యానికేతన్ విద్యార్థిని ఎ. సాయిలత ఎంపికైంది. ఈనెల 11,12,13 తేదీల్లో అన్నమయ్య జిల్లా మదనపల్లెలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన నుంది. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సాయిలతను పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రబాబు ,ప్రధానోపాధ్యా యులు శ్రీనివాసరావు,ప్రమీల,పిటి కోటేశ్వం ్రావు, కోచ్ వెంకట్ ,ఉపాధ్యాయులు అభినందించారు.

11,12 తేదీల్లో మాగుంట పర్యటన

ఒంగోలు కలెక్టరేట్ : ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఈనెల 11, 12 తేదీలలో పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఈనెల 11న సాయంత్రం 6 గంటలకు ఒంగోలులో స్థానిక కార్యక్రమాలకు హాజరవుతారు. ఈనెల 12న ఉదయం 9 గంటలకు ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలలో పాల్గొంటారు.

పశుబీమా పథకాన్ని పునరుద్ధరించాలి

గొర్రెలు,మేకల పెంపకం దారులు సంఘం డిమాండ్


ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.100 కోట్లు పశు నష్టపరిహారం నిధులను పెంపకందార్లు, రైతుల ఖాతాల్లో జమ చేసి వారి ఆదుకోవాలని ఎపి గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంటా శ్రీరామ్ డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న గంటా శ్రీరామ్

స్థానిక ఎల్‌బిజి భవన్‌లో సంఘం జిల్లా కమిటీ సమావేశం కండే బాలకష్ణ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గంటా శ్రీరామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక రకాల జబ్బులు, ప్రమాదాలు, ప్రకతి వైపరీత్యాలతో వందలాది జీవాలు చనిపోయి పెంపకం దారులు ఆర్థికంగా నష్ట పోతున్నారన్నారు. రెండు సంవత్సరాల క్రితం చనిపోయిన జీవాలకు ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. ఆ పథకాన్ని మధ్యలోనే రద్దు చేయడం దుర్మార్గమన్నారు. పశు బీమా పేరుతో మరో కొత్త పథకాన్ని తీసుకొచ్చి కేవలం 10 శాతం మాత్రమే గొర్రెలకు బీమా చేసి మధ్యలోనే ఆ పథకాన్ని ఆపేసినట్లు తెలిపారు.గొర్రె ఖరీదును ఆరు వేలుగా నిర్ణయించడం సరైంది కాదదన్నారు. రూ.10 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చి ఐదు సంవత్సరాలు అవుతున్న పెంపకందారులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. ఎంతో కొంత ఉపయోగ పడుతున్న పథకాలను ఎత్తివేయడం, కొత్త పథకాల పేరుతో పెంపకం దారులపై భారాలు వేయడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెంపకం దారుల పట్ల నిర్లక్ష్యం వీడి వారి సంక్షేమం కోసం నిధులు కేటాయించి వత్తిని అభివద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు బొడ్డు రామరాజు, రావెళ్ల వెంకట్రావు, గుమ్మా బాలనాగయ్య , నక్క గంగరాజు, బొమ్మన పోయిన శివయ్య, తాళ్లూరి శ్రీనివాసరావు, కోనంకి ఆంజనేయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దామచర్ల

కార్పెంటర్లకు కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తా

మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

విశ్వబ్రాహ్మణులకు అందుబాటులో ఉంటానని. కార్పెంటర్లకు కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తానని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు హామీ ఇచ్చారు. స్థానిక విశ్వబ్రాహ్మణ కల్యాణమండపంలో కార్తీక వన సమారాధన మహోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లా డుతూ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు ఎప్పుడు అంద ుబాటులో ఉంటానని, ఏ అవసరం వచ్చినా తనను సంప్రదిం చాలన్నారు. తొలుత చిన్నారులకు పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అంద జేశారు. తీ కార్యక్రమంలో ఆంజనేయస్వామి పీఠాధిపతులు బ్రహ్మానంద శర్మ, కల్యాణ మండపం అధ్యక్షుడు చోడ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శ పతకమూరి బాల సుబ్రమణ్యం, కోశాధికారి మంచా బాబు ఆచారి, టౌన్ ప్రధాన కార్యదర్శి గోవిందాచారి, సంఘ నాయకులు సదా శివ, పూసపాటి నరసింహాచారి, పూసపాటి సాయి, నాగాంజనేయులు, పతకమూరి శ్రీనివాస్, కె. శేషు పాల్గొన్నారు.

అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ల సమస్యలు పరిష్కరించాలని అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో ఒంగోలు నగర అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ అసోసియేషన్ సమావేశం చందలూరు శ్రీనివాసరావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ఒంగోలు నగర అపార్ట్‌మెంట్ వాచ్ మెన్ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంటున్నాయన్నారు. ఒంగోలు నగరంలో 473 అపార్ట్‌మెంట్స్ ఉన్నాయని, ఇక్కడ పనులు చేయడానికి అనేక ప్రాంతాల నుంచి వలసలు వచ్చి చాలీచాలని జీతాలతో బతుకుతున్నారన్నారు. ఇంటి నివేశ స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారని, గతంలో ఇంటి నివేశన స్థలాల కోసం దరఖాస్తు పెట్టుకున్నా ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఇంటి పనివార్లకు రోజువారీ వేతనం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రజక వత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్ష



మాట్లాడుతున్న నాయకులు

కార్యదర్శులు టంగుటూరు రాము , రాయల మాలకొండయ్య, ఉపాధ్యక్షులు కోటేశ్వరావు, డాక్టర్ కష్ణయ్య, సహాయ కార్యదర్శి మంచికలపాట శ్రీనివాసులు,అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ జిల్లాకమిటీ ప్రధాన కార్యదర్శి సోరగుడి శ్రీనివాసులు , కమిటీ సభ్యులు కల్లగుంట శ్రీనివాసరావు, నాగేశ్వర నాయక్, మక్కెన అమరయ్య ,కొండలు, శోభన్ బాబు, శివ పాల్గొన్నారు.

ఉద్యానవన పంటలకు తీరని నష్టం

రూ .14 .64 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ కోసం ప్రతిపాదనలు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

తుపాను కారణంగా జిల్లాలో ఉద్యానవన పంటలకు బాగా నష్టం వాటిల్లింది. మిరప,అరటి,పసుపు, కూరగాయలు, పూల తోటల రైతులు అపారంగా నష్టపోయారు. జిల్లాలో 38,961 ఎకరాల్లో పలురకాల ఉద్యానవన పంటలు సాగు చేయగా తుపాను కారణంగా 20,223 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. తుపానుతో వీచిన పెను గాలుల కారణంగా అరటి బోదెలు విరిగిపడ్డాయి. భారీ వర్షాల కారణంగా మిరప, పసుపు, కూరగాయల పొలాలు నీటిలో మునిగిపోయాయి. కారంచేడు, పర్చూరు, ఇంకొల్లు, సంతమాగులూరు, బల్లికురవ, మార్టూరు తదితర మండలాల్లో 16,783 ఎకరాల్లో మిరప పైరుకు తీవ్రనష్టం వాటిల్లింది. కొల్లూరు,బట్టిప్రోలు,సంతమాగులూరు మండలాల్లో 1,684 ఎకరాల్లో అత్యధికంగా అరటితోటలు ధ్వంసమయ్యాయి .కొల్లూరు, బట్టిప్రోలులో మండలాల్లో 537 ఎకరాల్లో పసుపు తోటలు దెబ్బతిన్నాయి.కర్లపాలెం,



దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న అధికారులు

చెరుకుపల్లి మండలాల్లో 1,025 ఎకరాల్లో కూరగాయల తోటలు అధికంగా దెబ్బతిన్నాయి. బాపట్ల మండలంలో పూలతోటలకు, సంతమాగులూరు,బల్లికురవ మండలాల్లో బొప్పాయి తోటలకు నష్టం జరిగింది. గత నాలురోజులుగా ఉద్యానవన శాఖ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి పంటల నష్టాలను అంచనా వేశారు. ప్రాథమిక నివేదిక సిద్ధం చేసి రూ.14.64 కోట్ల ఇన్‌పుట్ సబ్సీడీ కోసం ప్రతిపాదనలు రూపొందించారు.

మినరల్ ఎగుమతులపై కోవిడ్ ప్రభావం

- 71 శాతం పడిపోయిన ఆదాయం
- రామాయపట్నం పోర్టు ద్వారా రూ.18 కోట్ల ఆదాయం..
- ఆదాయం రాబట్టేందుకు బిడ్డింగ్ విధానం అమలు
- జిల్లా మైన్స్ అండ్ జియాలజీ అధికారి బి.జగన్నాధరావు

ప్రజాశక్తి-ఒంగోలు

మినరల్ ఎగుమతులపై కోవిడ్ ప్రభావం తీవ్రంగా ఉందని జిల్లా మైన్స్ అండ్ జియాలజీ అధికారి బి. జగన్నాధరావు తెలిపారు. ఈ ఏడాది ఆదాయం 71 శాతానికి పడిపోయినట్లు తెలిపారు. మినరల్ ఎగుమతులపై కోవిడ్ ప్రభావం గురించి జగన్నాధరావు ప్రజాశక్తి ముఖాముఖిలో వివరించారు. అవన్నీ ఆయన మాట్లాలోనే...



ముఖాముఖి

గ్రానైట్ ఎగుమతులు ద్వారా ఏటా ప్రభుత్వానికి గణనీయమైన ఆదాయం లభించేది. కోవిడ్ ప్రభావం ఈ ఏడాది తీవ్ర సంక్షోభం చూపింది. సీనరేజ్ కూడా గణనీయంగా తగ్గింది. ఈ ఏడాది రూ. 410 కోట్లు టార్గెట్ కాగా 2023 నవంబర్ నాటికి రూ. 314 కోట్లు గానూ కేవలం రూ. 237 కోట్లు (71శాతం శాతం) ఆదాయం సమకూరింది. కోవిడ్ కారణంగా తైవాన్, చైనా దేశాలకు ఎగుమతులు పూర్తిస్థాయిలో తగ్గాయి. ఎగుమతులు కేవలం 48 శాతానికి పడిపోయాయి.

రామాయపట్నంపోర్టు ద్వారా రూ.18 కోట్ల ఆదాయం

రామాయపట్నం పోర్టు నిర్మాణానికి అవసరమైన గ్రానైట్ ఎగుమతులకు సీనరేజ్ రూపంలో రూ.18 కోట్ల రూపాయల ఆదాయం లభించింది. ప్రభుత్వం నిబంధనల ప్రకారం నిర్దేశించిన సీనరేజ్ చెల్లించడం ద్వారా మేరీ టైం బోర్డు నుంచి ఈ ఆదాయం సమాకూరింది.

స్లాబ్ విధానం పాలిషింగ్ యూనిట్లకు ప్రయోజనకరం..

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్లాబ్ విధానం పాలిషింగ్ యూనిట్ల యజమానులకు ప్రయోజనకరం ఉంటుంది. గతంలో క్యూబిక్ మీటర్ వంతున రాయల్టీ చెల్లించాల్సిఉండేది. ఈ పద్ధతి యూనిట్ల యజమానులకు భారంగా ఉండేది. మిషన్ యూనిట్‌గా పరిగణించి స్లాబ్ పద్ధతి ప్రవేశపెట్టిన అనంతరం పాలిషింగ్ యూనిట్ల యజమానులకు కొంత ఆర్థికమైన వెసులుబాటు లభించింది. ఈ పద్ధతిలో ఒక్కో మిషన్ కు 22 మీటర్లకు సంబంధించి రూ. 27 వేల రాయల్టీ చెల్లిస్తే సరిపోతుంది.

బిడ్డింగ్ విధానం అమలు....

మినరల్ క్వారీయింగ్‌కు సంబంధించి గతంలో అమలులో ఉన్న లీజు విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. దాని స్థానంలో బిడ్డింగ్ విధానం ప్రవేశపెట్టింది. ఈ విధానంలో ఎక్కువ మొత్తంలో కోట్ చేసిన వ్యక్తి లేదా సంస్థకు హక్కులు దక్కేందుకు నిర్దేశించిన ఈ ప్రక్రియతో ప్రభుత్వానికి అదనంగా ఆదాయం సమకూరుతుంది. ఈ ఏడాది జిల్లాలో నలుగురు క్వార్జ్, ముగ్గురు గ్రావెల్, ఒకరు గ్రానైట్ కు సంబంధించిన బిడ్డింగ్ దక్కించుకున్నారు.

గ్రావెల్ తవ్వకాలకు అనుమతులు తప్పనిసరి

ముందస్తు అనుమతి లేకుండా గ్రావెల్, కంకర తవ్వకాలు జరపడం నేరం. అక్రమ తవ్వకాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు. పోలీస్ కేసులతో పాటు పెనాల్టీ విధిస్తాం. క్వారీయింగ్ నిర్వహించేవారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత రాయల్టీ చెల్లించి ముందస్తు అనుమతి పొందాలి.

125 కేసులు నమోదు

2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి యరజర్ల ప్రాంతంలో గ్రావెల్ అక్రమ తవ్వకాలతో పాటు రవాణాకు పాల్పడిన వారిపై 125 కేసులు నమోదు చేశాం. వారి వద్ద నుంచి రూ.1.45కోట్లు పెనాల్టీ రూపంలో వసూలు చేశాం.అనుమతి లేకుండా అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.